కె.వోర్‌గారి
ఆయుర్వేద
మహాభృంగరాజ
తైలము
నెత్తి బ్రకలనురాలనీయదు
తలబాధలనునివారించును

Regd. No M. 1118

సంపుటం 48 సంచిక 76

STATE INFORMATION CENTRE ANDHRA PRADESH HYDERABAD

ఆంధ్రపత్రిక

301343

FOUNDER DESODHARAKA K. NAGESWARA RAO

స్థాపితం 1920
రెడ్డి అండ్ కో. (రిజిస్టర్డు)
గోపాలపురం
తూ. గో. జిల్లా
కుష్ఠు బొల్లి మేహపాడ వగైరా చర్మ సుఖ వ్యాధులకు ప్రత్యేక చికిత్స.
శాస్త్రీయ-ఆయుర్వేద ఔషధములు లభించును
→ కేటలాగు సలహా ఉచితము.
విజయవాడ - గాంధినగరం శాఖాకా ఆఫీసు ఎదుట

చూబాంచీలు :
నెల్లూరు-కాపు వీధి
సికింద్రాబాద్ 2560 కింగ్సు వే
వాల్తేరు-ఆర్ యస్ పోసు
రాజమండ్రి - మెయిన్‌రోడ్
బరంపురం-నీటి హైస్కూలు వీధి

శుక్రవారం 16-6-1961 ★★★ THE ANDHRA PATRIKA · MADRAS 6 పుటలు 7 నయాపైసలు

వచ్చే ఐదేళ్లలో 28 వేల మంది కొత్త ఉపాధ్యాయుల నియామకం

నిర్బంధ, ఉచిత ప్రాథమిక విద్యా పథకం అమలుకు సన్నాహం

సప్తాహ కార్యక్రమాలపై విద్యామంత్రి వివరణ

హైదరాబాద్, జూన్ 16 ఈ విద్యా సంవత్సరంనుంచి ఆరు-ఏడు- సంవత్సరాల వయస్సుగల పిల్లలకు ప్రాథమిక విద్యను నిర్బంధం చేయడానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిశ్చయించిందని విద్యామంత్రి శ్రీ యస్. బి. పి. పట్టాభిరామారావు ప్రకటించారు.

ఈనిర్బంధ విద్యాపథకాన్ని 1962-63 లో 6-8 వయస్సు వారికి, 1963-64 లో 6-9 వయస్సు పిల్లలకు, 1964-65 లో 6-10 వయస్కులకు క్రమంగా విస్తరింపజేయటం జరుగుతుందని జూన్ 17 నుంచి ప్రారంభం అవుతున్న ప్రాథమిక విద్యా సప్తాహోత్సవాల సందర్భంలో పత్రికలకు ఒక ప్రకటనకు చేస్తూ రాష్ట్ర విద్యామంత్రి పల్లడించారు. ఈవిధంగా మూడవ ప్రణాళిక ఆఖరుకు 6-11మధ్య వయస్సు గల పిల్లల నందరినీ నిర్బంధ ప్రాథమిక విద్యాపథకం క్రిందకు తీసుకొని రాదలచామన్నారు.

నిర్బంధ ప్రాథమిక విద్యాపథకాన్ని యీ విద్యా సంవత్సరం నుంచి అమలు జరుపటానికి తీసుకుంటున్న చర్యలను ఉదహరిస్తూ రాష్ట్ర విద్యామంత్రి ఇంకా ఈ విధంగా తెలియజేశారు.

పాఠశాలలులేని ప్రాంతాల్లో ప్రాథమిక పాఠశాలలను కొత్తగా ఏర్పాటు చేయటం యిప్పుడున్న పాఠశాలలలో అదనంగా మరికొంతమంది ఉపాధ్యాయులను నియమించటం జరుగుతుంది. మూడవ ప్రణాళికా కాలంలో ఒకటి నుంచి అయిదవ తరగతివరకు దాదాపు 16 లక్షలమంది పిల్లలకు అదనంగా చేర్పుకోవాలనీ 28 వేల మంది ఉపాధ్యాయులను కొత్తగా నియమించాలనీ ఆలోచిస్తున్నాము.

పంచాయతీ సమితులు ఉన్న ప్రాంతాల్లో పంచాయతీ సమితులు సమితులులేనిచోట్ల జిల్లా పరిషత్తులు యీ నిర్బంధ ప్రాథమిక విద్యా పథకాన్ని అమలుజరుపుతాయి. పురపాలక సంఘాలు ఉన్న ప్రాంతాల్లో పురపాలక సంఘాలు అమలు జరుపుతాయి. తెలంగాణా ప్రాంతంలో ప్రాథమిక విద్య తిమ్మ అజమాయిషీలోఉన్న పురపాలక సంఘాల ప్రాంతాలు సమితేతర ప్రాంతాల్లో జిల్లా విద్యాశాఖాధికారి యీపథకాన్ని అజమాయిషీ చేస్తారు. ప్రాథమికవిద్యా సప్తాహోత్సవాల సమయంలో శ్రీ పురుషస్వచ్ఛంద సేవకులు ఇంటింటికివెళ్ళి పిల్లలను బడికి పంపవలసినదిగా ప్రాధేయపడుతారు. ఇంకా పాఠశాలల అభివృద్ధికీ, మధ్యాహ్నభోజనాల ఏర్పాటుకు వీరు విరాళాలుగూడా వసూలు చేస్తారు. విద్యను వ్యాప్తి చేయవలసిన అవసరాన్ని ప్రజలకు బోధించటంతోపాటు, యీసప్తాహ సమయంలో పిల్లల ఊరేగింపులు, నాటక ప్రదర్శనలు గూడా ఏర్పాటవుతాయి."

ఇది ఒక మహాకార్యమని చెప్పుతూ ప్రజల సహకారంతో యీలక్ష్యాన్ని సాధిస్తామనే ఆశిస్తున్నానని శ్రీ పట్టాభిరామారావు వ్యక్తంచేశారు.

పాఠశాలల అభివృద్ధికి విరాళాలు యివ్వవలసినదిగాను, పిల్లలమధ్యాహ్న భోజనాలకు, బీదపిల్లలకు పుస్తకాలు, దుస్తులు ఉచితంగా సప్లయిచేయటానికి ప్రభుత్వం యిస్తున్న గ్రాంట్లకు అదనంగా మరికొంత సహాయం చేయవలసినదిగాను మంత్రి విజ్ఞప్తిచేశారు.

'కేశవనగర్'

రాజకీయ మహాసభ ఆవరణానికి జమలాపురం పేరిట నామకరణం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, జూన్ 15: భువనగిరిలో ఈ నెల 19 వ తేదీనుండి జరుగనున్న ఆంధ్రప్రదేశ్ రాజకీయమహాసభ ఆవరణానికి ప్రముఖ తెలంగాణా నాయకుడు స్వర్గీయ సర్దార్ జమలాపురం కేశవరావ్ పేరిట 'కేశవనగర్' అని నామకరణం చేశారు. రాజకీయమహాసభలతోపాటు ప్రదేశ్ పంచాయతీ మహాసభలు ప్రదేశ్ మహిళామహాసభలూ కూడ జరుగనున్నాయి. సభలకు సన్నాహాలు ఏర్పాట్లు పూర్తికావస్తున్నాయి.

మహాసభ ఆవరణలో వేసిన పెద్ద పందిరిలో లక్షమంది ప్రజలు కూర్చోవచ్చు. అన్ని రకాల వాహనాలకు తిట్టుకు సేటట్లు నిర్మించిన ఈ పందిరిలో ఒక బ్రహ్మాండమైన వేదిక నిర్మించారు.

ప్రదేశ్ కాంగ్రెసు ప్రతినిధులందరికీ, మండల్ కాంగ్రెసు అధ్యక్షులకూ, జిల్లా పరిషత్ కాంగ్రెస్ పార్టీ సభ్యులకూ, మున్సిపల్ కాంగ్రెసు పార్టీ నాయకులకూ, కేంద్రరాష్ట్ర శాసనసభలలోని కాంగ్రెస్ సభ్యులందరికీ ఆహ్వానాలు పంపారు. ఆహ్వానాలు అందినా, పొరపాటున అందకపోయినా ఆహ్వానితులందరూ ఇదే ఆహ్వానంగా భావించి సభికులు విచ్చేయవలసిందని ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కార్యదర్శి ఒక ప్రకటన చేశారు. మహాసభ జరుగుతున్నదినాలలో ప్రతి రాత్రీ సాంస్కృతిక కార్యక్రమాలు ఉంటాయి. ప్రఖ్యాతి కళాకారులు ఈ కార్యక్రమాలలో పాల్గొంటారు.

19 వ తారీకు మధ్యాహ్నం రెండు గంటలకూ, 20, 21 వ తేదీలలో సాయంత్రము 7 గంటలకు గాంధీభవన్ నుండి భువనగిరికి ప్రత్యేక బస్సులు నడుపటానికి రవాణాసంస్థతో ఏర్పాటులు చేశారు.

ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసులో దాదాపు 10 లక్షల మంది ప్రాథమిక సభ్యులు ఉన్నారు. 11000 మంది కార్యకర్తలు ఉన్నారు. రాష్ట్రంలో 1273 మండల కాంగ్రెసు సంఘాలు ఉన్నాయి. 22 జిల్లా కాంగ్రెసు సంఘాలు దాదాపు 200 తాలూకా పట్టణ కాంగ్రెసు సంఘాలూ ఉన్నాయి.

మందుల చోరీ

వార్డుబాయ్ అరెస్టు

హైదరాబాద్, జూన్ 16: మొన్న బుధవారంనాడు, సికింద్రాబాద్ గాంధీ ఆస్పత్రి శిశు చికిత్సాలయం నుంచి రు 400 విలువగల ఔషధాలు మాయమైనాయి. ఈదొంగతనం సందర్భంలో నగరపోలీసులు అన్సారీ అనే వార్డుబాయిని అరెస్టుచేసి, యీ పోయిన మందుల్లో సగానికి పైచిలుకు స్వాధీనం చేసుకున్నారు. దర్యాప్తు జరుగుతున్నది.

జర్మనీ సరిహద్దు మూసివేత

అణ్వస్త్రయుద్ధం

కృశ్చేవ్ హెచ్చరిక: యూరప్ సమస్యల పరిష్కారానికి ఈ ఏడాదే గడువు

మాస్కో, జూన్ 16: యూరప్ సమస్యల శాంతియుత పరిష్కారం ఈ సంవత్సరంలోనే సాధించి తీరాలని సోవియెట్ ప్రధాని శ్రీ కృశ్చేవ్ నిన్న నిక్కడ నొక్కి చెప్పారు.

అదే కంఠంతో ఒక హెచ్చరిక చేస్తూ జర్మనీ సరిహద్దులను సవరించేందుకు ఏ ప్రయత్నం చేసినా అణ్వస్త్ర సమరాన్ని కోరి తెచ్చుకొంటున్నారని గ్రహించదగు సన్నారు.

ఇటీవల వియెన్నాలో అమెరికా అధ్యక్షుడు శ్రీ కెనెడీతో జరిపిన సంభాషణలను సోవియెట్ ప్రజానీకానికి టెలివిజన్, రేడియో ద్వారా నివేదిస్తూ నాజీ జర్మనీతో పోరాడిన సమస్తరాజ్యాలు శాంతి సభ జరిపి జర్మనీపై శాంతి ఒప్పందంచేసుకోవలెనని కోరారు.

అదేసమయంలో జర్మనీసరిహద్దులను మార్చ ఏ యత్నం జరిగినా అణ్వస్త్ర యుద్ధం తప్పదని హెచ్చరించారు.

శ్రీ కృశ్చేవ్ ఇంకా యిలా ప్రసంగించారు.

"శాంతి ఒడంబడికే జరిగినప్పుడు పశ్చిమబెర్లిన్‌తో వార్తా తిదితరమార్గాలు పెట్టుకోదలచినవారు జర్మన్ డెమొక్రటిక్ రిపబ్లికుతో సంప్రతింపులు జరుపవలసివుంటుంది.

"శాంతి ఒప్పందానికి విరుద్ధంగా ఆయుధ ప్రయోగం చెయ్యగలమని కొందరు బెదరించారు. వీరికి పాపం, వివిధదేశాలశక్తులు తారుమారైనట్లు తెలియదు. అట్టివిధానం విఫలం కాకతప్పదు. బలం చూచుకు మాట్లాడితే లాభంలేదు: బలప్రయోగానికి బలప్రయోగంతో చేసే సమాధానం చెప్పగలయి.

"ముఖాముఖిచర్చలు ఎంతోమంచివి. యిటీవ్నాలో జరిగినట్టి సమావేశం వాంఛనీయమైనది.

సోవియెట్ అమెరికను సంబంధాలు అభివృద్ధిచెందే సుసమయం రాగలదని, దీని సత్ప్రభావం అంతర్జాతీయ పరిస్థితిపై వుండగలదని నేనువిశ్వసిస్తున్నాను.

"ప్రస్తుత పరిస్థితులలో అణ్వాయుధ పాటవపరీక్షల నిషేధం సమస్యను సంపూర్ణ నిరాయుధీకరణ సమస్యతో చేర్చి పరిష్కరించడం ఉత్తమం.

"నిరాయుధీకరణపై ఒప్పందం చేసుకోవడంద్వారా తృతీయ ప్రపంచ సంగ్రామం నివారించేందుకు యేము సర్వ ప్రయత్నాలు చేస్తున్నాము.

"వాలు గేట్లుగా జెనీవాలో జరుగుతున్న సంభాషణలపైని పేదకలను జెనీవా సదస్సులో కలిపి కొత్తి అధ్యాయం ప్రారంభించుదామని పాశ్చాత్యులువాదిస్తున్నారు. నిరాయుధీకరణ సంభాషణలు ముందుకు వెళ్ళకపోవడానికి బాధ్యులు వారే.

"పాశ్చాత్యరాజ్యాలు కనుక సమగ్ర నిరాయుధీకరణకు అంగీకరిస్తే ఏకంట్రోలు పద్ధతికైనా సోవియెట్ రష్యా సిద్ధంగా వున్నది. సమర్థమైన కట్టుదిట్టాలను రష్యా కోరుతున్నదని తిరిగి చెప్పదలచాను.

"అమెరికా, రష్యా ప్రభుత్వాలపై కల గురుతర బాధ్యతలను శ్రీ కెనెడి గుర్తించినారని నా అభిప్రాయం.

ఆంధ్ర విశ్వవిద్యాలయ ఉపాధ్యక్షపదవి

డాక్టర్ ఎ. ఎల్. నారాయణ నియామకం

హైదరాబాద్, జూన్ 15: శాసనపరిషత్తు సభ్యుడు డా॥ ఏ. యల్. నారాయణ, ఆంధ్ర విశ్వవిద్యాలయ ఉపాధ్యక్షులుగా నియమితులైనారు.

ఆంధ్ర విశ్వవిద్యాలయ ఛాన్సలర్ శ్రీ భీమసేన్ సచార్, డా॥ నారాయణను అయిదేళ్ళపాటు ఆంధ్ర విశ్వవిద్యాలయ ఉపాధ్యక్షుడుగా నియమించినట్లు రాజభవన నుంచి జారీ అయిన ఒక ప్రకటన తెలుపుతున్నది. వీరి ఉద్యోగంలో ప్రవేశించిన తేదీ లగాయతు అయిదేళ్ళపాటు పదవిలో ఉంటారు.

మద్రాసు విశ్వవిద్యాలయ ఉపాధ్యక్షుడు డా॥ వి. లక్ష్మణస్వామి ముదలియార్, కేంద్ర గృహ నిర్మాణశాఖ మంత్రి డా॥ బి. గోపాలరెడ్డి, సుప్రీంకోర్టు న్యాయమూర్తి శ్రీ కె. సుబ్బారావుతో ఏర్పాటైన సెలెక్షన్ కమిటీ, ముగురు సభ్యులను సిఫార్సు చేస్తూ ఒక జాబితాను గవర్నర్‌కు అందజేయగా ఆయన దానిని నిరాకరించినట్లు వార్తలు రావటం, దానిపై యీ ఉపాధ్యక్షుని నియామక వ్యవహారం కొంత వాద ప్రతివాదాలకు దారితీయటం విదితమే.

ఉపరాష్ట్రపతి డా॥ సర్వేపల్లి రాధాకృష్ణన్ కుమారుడైన శ్రీ యస్. గోపాల్‌ను ఆంధ్ర విశ్వవిద్యాలయ ఉపాధ్యక్షుడుగా నియమింప జేయటానికి కొందరు యత్నించటాన్నిబట్టి గవర్నర్, యీ జాబితాను నిరాకరించారని క్రిందటి రాష్ట్ర శాసనసభ సమావేశం ప్రతిపక్షంవారు ఆరోపించి ఉన్నారు. ఆఖరుకు గవర్నర్, డా॥ నారాయణను నియమించారు. సెలెక్షన్ కమిటీ సిఫార్సు చేసిన ముగ్గురిలో డా॥ నారాయణ ఒకరు. మిగిలిన యిద్దరు: శ్రీ ఎం. ఆర్. అప్పారావు (శాసనసభ్యుడు); శ్రీ వి. గోపాలస్వామి (ఆంధ్ర విశ్వవిద్యాలయ రిజిస్ట్రారు.)

వెనుకటి ఉపాధ్యక్షుడు డా॥ వి. యస్. కృష్ణను విశ్వవిద్యాలయ ఆర్థిక సహాయ సంఘం అధ్యక్షుడుగా నియమించినందువల్ల ఆంధ్ర విశ్వవిద్యాలయ ఉపాధ్యక్ష పదవి ఖాళీఅయింది. విద్యాశాఖ డైరెక్టర్ డా॥ రామ్‌లాల్ యిప్పుడు ఉపాధ్యక్షుడుగా వ్యవహరిస్తున్నారు.

డా॥ నారాయణ సుప్రసిద్ధ విద్యావేత్త. విజయనగరం మహారాజ కళాశాల ప్రధానాచార్యులుగా లోగడ పని చేసి ఉన్నారు.

ప్రముఖ రచయిత సంపాదకుడు శ్రీ కాసా సుబ్బారావు కాలధర్మం

మద్రాసు, జూన్ 16: ప్రముఖ జర్నలిస్టు "స్వరాజ్య" వారపత్రిక సంపాదకులు శ్రీ కాసా సుబ్బారావు నేటి తెల్ల వారుజామున 8-10 కి మృతి చెందారని తెలియజేయడానికి విచారపడుతున్నాము.

శ్రీ కాసా సుబ్బారావు (65) పక్షం రోజులనుంచి శ్వాసకోశ సంబంధమైన వ్యాధితో బాధపడుతుండేవారు. భార్య, ఇద్దరు కొడుకులున్నారు.

శ్రీ సుబ్బారావు మహాయనిరాకరణోద్యమం దినాల్లో శ్రీ॥ శ్రీ॥ ప్రకాశం పంతులుగారు స్థాపించిన ఆంగ్ల దినపత్రిక "స్వరాజ్య" లో జర్నలిస్టుగా మొదట చేరారు. తిరువాతి బొంబాయి నుండి వెలువడే "ఫ్రీప్రెస్ జర్నల్", కలకత్తా 'ఇండియన్ నేషన్స్' పత్రికలకు సంపాదకులుగాను, మద్రాసునుండి వెలువడుతుండిన "ఇండియన్ ఎక్స్‌ప్రెస్" సంపాదకులుగాను పనిచేశారు. తిరువాతి రాజకీయ వారపత్రిక 'స్వతంత్ర'ను ప్రారంభించి దానికి సంపాదకులుగా పనిచేశారు. తరువాతి 'స్వరాజ్య'ను స్థాపించి సంపాదకులైనారు.

శ్రీ సుబ్బారావు మరణించారన్న [illegible] పతి శ్రీ జి. నరసింహం, రాజాజీ, 'కలికి' సంపాదకులు శ్రీ సదాశివం అమెరికన్ కౌన్సిల్ శ్రీ సైమన్స్, కేంద్ర మాజీ ఆర్థికమంత్రి శ్రీ చింతామణి దేశముఖ్, వారి సతి శ్రీమతి దుర్గాబాయ్, శ్రీ డి. యస్. శాస్త్రి, (సెంట్రల్ బ్యాంకి) ఆలిండియా రేడియో స్టేషన్ డైరెక్టరు శ్రీ ఎస్. ఎన్. యూర్తి, హిందూ సహాయ సంపాదకుడు శ్రీ వి. కె. నరసింహన్, ఆనందవాణి సంపాదకుడు శ్రీ వి. కాళిదాసు తిదితర నగర ప్రముఖులువచ్చి కీర్తిశేషులు శ్రీ సుబ్బారావు కుటుంబాన్ని పరామర్శించారు. అంత్య క్రియలు నేటి మధ్యాహ్నం జరిగాయి.

జీవితం

శ్రీ కాసా సుబ్బారావు 1896 జనవరి 28 వ నెల్లూరులో ఒక మధ్య తరగతి కుటుంబంలో జన్మించారు. నెల్లూరు "వి. ఆర్. కాలేజ్"లో విద్య నభ్యసించారు. మద్రాసు "ప్రెసిడెన్సీ కాలేజి"లో చదివి ఫిలాసఫీ (నీతిశాస్త్రము)లో డిగ్రీ పుచ్చుకున్నారు. రాజమండ్రిలో టీచర్ ట్రయినింగ్ పొంది 1918లో ఉపాధ్యాయ వృత్తిలో ప్రవేశించారు.

ఆంధ్రజాతీయ నాయకుడు శ్రీ టి. ప్రకాశంగారి ఆదేశంపై రాజకీయాల్లో ప్రవేశించి, మహాత్మా గాంధి సందేశాన్ని నెల్లూరుజిల్లా గ్రామాల కందచేశారు. 1924లో శ్రీ ప్రకాశం మద్రాసులో "స్వరాజ్య" పత్రికను ప్రారంభించినప్పుడు ప్రకాశంగారి కోరికపై శ్రీ సుబ్బారావు "స్వరాజ్య" సంపాదక వర్గంలో ఒకరుగా చేరారు. తిరువాతి కొన్ని ఏండ్లకు ఆ "స్వరాజ్య" మూసివేయబడింది.

శ్రీ సుబ్బారావు స్వాతంత్ర్యోద్యమంలో పాల్గొని మూడుసార్లు జైలు కెళ్లారు స్వాతంత్ర్యోద్యమ తొలి దినాల్లో విజేతీ పడ్డలు బహిష్కరించే అంగళ్ళముందు పికెటింగ్ జరిపినందుకు శ్రీ సుబ్బారావును పోలీసులు చితక గొట్టారు.

గత రెండేండ్లుగా శ్రీ సుబ్బారావు ఆరోగ్యము సరిగాలేదు. రెండుసార్లు తీవ్రంగా జబ్బుపడ్డారు.

శ్రీ రాజగోపాలాచారి సంతాపం

"శ్రీ సుబ్బారావు మృతివల్ల నాకు కలిగే దుఃఖము అందరికీ తెలుసు. నేను బాండే పట్టానికంటే శ్రీ సుబ్బారావు మృతివల్ల దేశానికి చాలా నష్టము. మన నుండి మరొక సాహసవంతుడు, నమ్మిన సిద్ధాంతాల తూ. చ. తప్పకుండా ఆచరించేవారు వెళ్లిపోయారు," అని స్వతంత్రపార్టీ నాయకుడు శ్రీ సి. రాజగోపాలాచారి అన్నారు.

డా. చెన్నారెడ్డికి పుత్రవియోగం

హైదరాబాద్, జూన్ 16: మాజీ మంత్రి శ్రీ డా॥ యం. చెన్నారెడ్డి జ్యేష్ఠపుత్రుడు శ్రీ కృష్ణారెడ్డి, నిన్న హఠాత్తుగా మరణించారు. శ్రీ కృష్ణారెడ్డి వయస్సు 20 సంవత్సరాలు.

శ్రీ కృష్ణారెడ్డి బి. యస్ సి. చదువుతున్నారు. నిన్న ఆకస్మాత్తుగా ఆయనకు రక్తం వాంతిఅయింది. వైద్యచికిత్స చేసినప్పటికీ పరిస్థితి క్షీణించిపోయింది.

శ్రీ కృష్ణారెడ్డి అంబర్‌పేట స్మశాన వాటికలో అంత్యక్రియలు జరిగాయి. మాజీ మంత్రి శ్రీ గోపాల్ రావ్ ఎక్బోటేతో పాటు పలువురుమిత్రులు, తెలిసినవారు శ్రీ చెన్నారెడ్డి యింటికి వెళ్లి పరామర్శించారని తెలియజేశారు.

25 న కృష్ణా, గోదావరి నదీజలాల దినోత్సవం

రాష్ట్రవ్యాప్తంగా జరపాలని అఖిలపక్షసభ కార్యాచరణ సంఘం విజ్ఞప్తి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, జూన్ 15: "కృష్ణా గోదావరినదీ జలసద్వినియోగ దినోత్సవం" జూన్ 25 వ తేదీన ఆంధ్రప్రదేశ్ అంతటా జరిపాలని శ్రీ తెన్నేటి విశ్వనాథం అధ్యక్షతనుకల కృష్ణా, గోదావరి వినియోగ అఖిలపక్ష మహాసభ కార్యాచరణ సంఘం నేడు ఆంధ్రప్రజానీకానికి విజ్ఞప్తి చేసింది.

నదీజల ఉపయోగంపై జరిగిన 1951 వ సంవత్సరపు ఒప్పందంపట్ల మహారాష్ట్ర, మైసూర్‌ల వైఖరివల్ల ఆంధ్రప్రదేశ్‌కు మహోపద్రవ మేర్పడిందని కార్యాచరణసంఘ సమావేశకర్త డాక్టర్ ప్రకాశ్ చంద్ర శతపతి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అందుచేత ఎట్టి పరిస్థితులలోను పోచంపాడు, శ్రీశైలం ప్రాజెక్టులకు అంతరాయం కలుగదని కేంద్రప్రభుత్వం హామీ ఇచ్చి తీరాలని ఆంధ్ర ప్రజానీకం ముక్తకంఠంతో కోరాలని ఆయన గట్టిగా కోరారుకూడా.



క్రొత్తగా చేర్చిన
3000
అడుగుల మార్పులతో
మరియు
శ్రావ్యమైన పాటలతో
పునర్విమర్శ
చేయబడిన
MUGHAL-E-AZAM
మొఘలే - ఆజామ్
ప్రెసిడెంటు బహుమతి పొందిన
హిందీ చిత్రం
సెలెక్ట్ - మద్రాసు
లో చూపబడుతూంది
మ॥ 2; సా॥ 6; రా॥ 10 గం.

పండిత
డి. గోపాలాచార్యులవారి
శ్రీ
అమృతం
ఆరోగ్యానికి బలానికి
ఆయుర్వేదాశ్రమం
(ప్రైవేట్) లిమిటెడ్
మదరాసు-17

మెండరు నోటీసు

గుంటూరుజిల్లా, ఒంగోలు తాలూకా, కొనులుప్పలపాడు గ్రామంలో వేంచేసియుండే శ్రీ వేణుగోపాలస్వామి వారి దేవస్థానమునకు సంబంధించిన యీక్రింది భూములకు సీలువేసిన మెండర్లు 20-6-61 లేదీ సాయంత్రము 4 గంటలవరకు యీ క్రింద తెలిపిన అడ్రసుకు ధరావత్తు రు 350/- చెల్లించి పంపుకొనవచ్చును. గడువుమీరిన మెండరులు అంగీకరించబడవు. తీసికొనబడిన మెండరులు శ్రీ కొట్ల ఆనిస్టాంటు కమీషనరువారి చేతుమీదుగా తెరువబడి వారి నూతనల మేరకు అంగీకరించబడును.

శ్రీ ఆంజనేయస్వామివారి ఆలయము ఎత్తుపెంచి కట్టుబడిచేయుట, శ్రీ వేణుగోపాలస్వామివారి కళ్యాణ మహోత్సవము, మరమ్మతు చేయుట, ధ్వజము కొత్తది వేయుట. కాంక్షకొబడిన మొత్తము రు. 4000/-

దేవస్థానం ప్రాకారీగోడలు కట్టుట: రు. 4100/-

ఆలయము ముందు శ్రీ ఆంజనేయస్వామివారి ఆలయముచుట్టూ బండలు పరచుట. రు. 600/-

పని వివరములు, తెలిసికొనగోరు మెండరుదారులు తమ వారిని అడిగి తెలుసుకొనవచ్చును.

పుప్పలపాటి వెంకటగోపాలకృష్ణరావు,
హెరిడిటరీ ట్రస్టీ.
శ్రీ వేణుగోపాలస్వామివారి దేవస్థానం.

గవర్నమెంటు ట్రయినింగ్ కాలేజి - నెల్లూరు.

1961-62 సంవత్సరం క్రాఫ్ట్ ట్రెయినింగు కోర్సులలో ప్రవేశ వివరములు:

నెల్లూరు గవర్నమెంటు ట్రయినింగ్ కాలేజికి అనుబంధించియుండు క్రాఫ్ట్ ట్రయినింగ్ కోర్సుల (వీవింగ్, వుడ్ వర్క్)లకు ప్రవేశమునకు దరఖాస్తులు కోరబడుచున్నవి.

కోర్సుల కాలపరిమితి వివరములు:—

వీవింగ్—ఒక సంవత్సరము.

వుడ్ వర్క్: రెండు సంవత్సరములు

ఈ కోర్సులు ఇంతకు పూర్వము క్రాఫ్ట్ ట్రయినింగ్ నందు అనుభవము లేనివారికొరకే ఉద్దేశింపబడినవి. పై కోర్సులకు ప్రవేశించువారికి కావలసిన సామాన్య విద్యాయోగ్యతలు ఏమనగా:- (1) S. S. L. C. కోర్సు పూర్తిచేసి యూనివర్సిటి కోర్సులకు అర్హులై యుండవలెను. ఇందుకు సంబంధించిన అప్లికేషన్ ఫారములు గవర్నమెంట్ ట్రయినింగ్ కాలేజి ప్రిన్సిపాలువద్ద నుండి పొంది, వానిని పూర్తి చేసి 30-6-61 వ తేదీలోగా నెల్లూరు గవర్నమెంటు ట్రయినింగ్ కాలేజి ప్రిన్సిపాలువారికి పంపవలెను. ఆంధ్రప్రదేశ్ లోని నివసించు అభ్యర్థులందరికి ఈ కోర్సులు ఉచితముగా ఇవ్వబడును. ఎన్నుకొనబడిన అభ్యర్థులకు నెలకు రు. 18/-లు (పదు నెనిమిదిరూపాయలు) స్టయిఫండు ఇవ్వబడును.

(సం) యస్.జి. కృష్ణమూర్తి,
ప్రిన్సిపాల్.

హెడంజా
HADENSA
మూల వ్యాధులకు.
ప్రతి చోట దొరుకును

ఆగ్నేయ రైల్వే

అమ్మకపు నోటీసు

క్రింద కనబరచిన కళాసైకిళ్లు వాటికెదురుగా తెలిపిన వివరములప్రకారం అందుకొనబడి, అవి చేరిన స్టేషన్ లలో, చేరిన తేదినుండి ఎవరు తీసుకొని పోక నిలువయున్నవి. వీటిని విశాఖపట్నం స్టేషను/గూడ్సుషెడ్ ఆవరణవద్ద 30-6-1961 మరియు 1-7-1961 తేదీలలో శనివారం ఉ॥ 8 గంటలకు బహిరంగవేలములో అమ్మబడును.

బుక్ చేయబడిన పార్సిల్ కన్‌సైన్‌మెంట్లు: (1) బొంబాయి (వాడి బందరు) పార్సలు ఆఫీసునుండి విజయనగరమునకు 1-8-59లో వచ్చిన WBP 26/1 VZM మార్కులున్న 56 kg. తూకము గల అల్లిక ఇనుప మంచము. (2) మచిలీపట్నంనుండి విజయనగరమునకు 9-12-59 లో వచ్చిన MTM 493/1 VZM మార్కులుగల 36 kg. తూకముగల 1 చేలు బట్టలు.

బుక్ చేయబడిన గూడ్సు కన్‌సైన్‌మెంట్లు: (1) అహమదాబాదు జంక్షనునుండి 27-10-60 లో విజయనగరమునకు వచ్చిన ADI 3859/1 మార్కులుగల 80 kg. తూకముగల 1 చేలు C.P. సామానులు. (2) అహమదాబాదు జంక్షనునుండి 5-12-60 లో విజయనగరమునకు వచ్చిన ADI 3860/1 మార్కులుగల 20-22 kg. తూకముగల 1 చేలు C.P. సామానులు. (3) బెల్వాండానుండి 9-2-58 లో కొట్టబలసకు వచ్చిన 599 Q తూకముగల 1 బాగను జండా రాళ్ళు.

సంబంధములేని పార్సిల్ కన్‌సైన్‌మెంట్లు: (1) 3-10-60 లో విజయనగరమునకు వచ్చిన 90 kg. తూకముగల ఒక ఇనుపపెట్టె. (2) 10-8-60 లో విజయనగరమునకు వచ్చిన 6 kg. తూకముగల కాళంచేయబడిన ఒక చిన్న పెట్టె. (3) 15-8-60 లో విజయనగరమునకు వచ్చిన HWH 9749/1 మార్కులుగల 39 kg. తూకంగల 1 G.P. మోటారు భాగముల కట్ట. (4) రాంపూరునుండి 15-7-60 లో కంటకపల్లికి వచ్చిన RMU 609/4 KPL మార్కులున్న 90 kg. తూకంగల 4 చేలుల కాటన్ ట్విస్టు.

సంబంధములేని గూడ్సు కన్‌సైన్‌మెంట్లు: (1) పాలిమర్ నుండి [illegible] వచ్చిన SHM/NML మార్కులున్న 26 MS కాండ్ల కట్ట. (2) పిల్లారు జంక్షనునుండి 15-12-60 లో నెల్లిమర్లాకు వచ్చిన PHR 1/1 NML మార్కులుగల 16 kg. తూకంగల 1 పెట్టెమోటారు భాగములు. (3) తుర్లుపాడు నుండి 10-9-60 లో విజయనగరమునకు వచ్చిన TLU 26/4 VZM మార్కులున్న 4 పెట్టెల పలకలు. (4) కాలనూరి నుండి 12-9-60 లో విజయనగరమునకు వచ్చిన 2 టిన్నుల కోకిన్. (5) 13-3-60 లో విజయనగరమునకు వచ్చిన 1 బస్తా కుంకుమ. (6) 11-11-60 లో విజయనగరమునకు వచ్చిన 1 డ్రమ్ము ఆముదపు నూనె. (7) 10-9-60 లో విజయనగరమునకు వచ్చిన PM 14892 మార్కులున్న 1 డ్రమ్ము నూనె. (8) బాసికాతోపూరు నుండి 15-9-60 లో విజయనగరమునకు వచ్చిన BSKR 180/4 VZM మార్కులున్న 4 బుట్టలు గాజు సీసాలు. (9) బాసికాతోపూరు నుండి 26-11-60 లో విజయనగరమునకు వచ్చిన BSKR 126/7 VZM మార్కులున్న 7 బుట్టల గాజు సీసాలు. (10) ఫారిదాబాదునుండి 13-9-10 లో విజయనగరమునకు వచ్చిన FDB 2/10/1 మార్కులున్న 1 బస్తా. (11) సంబ్యాలనుండి 1-8-60 లో విజయనగరమునకు వచ్చిన NDL 53438/1 మార్కులున్న 1 గునీ పెట్టె. (12) గొరమనుండి 4-10-60 లో విజయనగరమునకు వచ్చిన GRY 4/7 మార్కులున్న 1 మోపు గునీ.

వేలంలో పాల్గొనదలచిన వారునకొలములో వేలమునకు హాజరుకావలెను.

వేలం షరతులు, నిబంధనలు విశాఖపట్నం టౌన్ స్టేషన్‌మాస్టర్ వద్దనుండి పొందవచ్చును.

చీఫ్ కమర్షియల్ సూపరింటెండెంటు.

పూవు మీ అదృష్టం చెప్పగలదు

మీ భవిష్యత్తులో ఏమి జరుగబోవునదిన్నీ మీ పరిస్థితి దర్శనముపరించిన్నీ మీరు తెలుసుకొనగోరినట్లయితే ఒక పోస్టు కార్డుపైన మీకు యిష్టమగు ఒక పువ్వుయొక్క పేరున్నూ, మీరు వ్రాయాలి తేదీ, వేళ వివరములున్నూ, మీ పరిస్థితి చిరు నామాయున్నూ పంటనే వ్రాసి పంపండి. జ్యోతిషశాస్త్రములోని రహస్య గణితము మూలముగా మేము గుణించి, మీరు కార్డు వ్రాసిన తేదీలగాయతు 12 మాసములలోని మీయొక్క అదృష్టము, లాభనష్టములు, జీవిత మార్గము, ఏ వ్యవహారములో మీకు జయము కలుగునో, ఉద్యోగం విషయంలో మంచి చెడ్డలు, మార్పులు, ఆరోగ్య విషయము, పరదేశిగమనము, తీర్థయాత్రలు, వివాహము, స్త్రీసుఖము, సంతానము, నిధిని శేషములు, లాటరీ, అకస్మాత్ద్రవ్య లాభము మొదలగువానినిపరించి స్పష్టముగా మాసవారీగా వ్రాసి రు. 1-25 న.పైసలకు మాత్రము వి. పి. గా పంపగలము. (వి.పి. ఛార్జీలు ప్రత్యేకం). దుష్టగ్రహము లేవైనా పున్నయెడల శాంతిచేయు విధానం కూడా తెలుపగలము. వివరములు మా పూర్తిపైన పంపబడును. మేము పంపిన జోగట్టా మీకు తృప్తిగా లేనియెడల సైకము వాపసు. ఒకసారి పరీక్షించండి. ఆడ్రసు ఇంగ్లీషులో వ్రాయండి.

Pt. Dev Dutt Shastri, Raj Jyothish (AP-3) JULLUNDUR CITY.

పలువడుతోంది!
రేరాజు
ప్రజల కరతల మాసపత్రిక
ఎడిటర్: డాక్టర్ సూర్యనారాయణ
వెల 37 నయా పైసలు.
దేశమంతటా సమర్థులైన ఏజెంటులు కావలెను
వివరాలకు:
రేరాజు కార్యాలయం
సామర్లకోట.

వ్యవసాయ కళాశాల, బాపట్ల

వ్యవసాయంకోర్సుకు ప్రీ-ప్రొఫెషనల్ తరగతిలో మొదటియేడాది బి. యస్. సి; (ఎ బి) డిగ్రీ కోర్సుకు ప్రవేశము: పై కోర్సుల్లో ప్రవేశాలకు దరఖాస్తులను అందుకొనుటకు ఆఖరు తేదీ 30-6-1961 వరకు పొడిగింపబడినది దరఖాస్తుఫారాలు, ప్రాస్పెక్టస్ కావలసినవారు రు. 1/-ఎం. ఓ. ద్వారాగాని స్వయంగాగాని వ్యవసాయము లోని ప్రీ-ప్రొఫెషనలు కోర్సునకున్నూ, రు1 మొదటియేడాది బి. యస్. సి. అగ్రిమెంట్ కల్చరల్ డిగ్రీకోర్సునకున్నూ, పెల్లించి ప్రిన్సిపాల్, అగ్రికల్చరల్ కాలేజి, బాపట్ల వారిద్వారా పొందవలెను. హాస్టల్, స్టాంపులు హాస్టల్ ఆర్డర్లు స్వంతిచిరునామా వ్రాసినవెంటనే పంపించబడవు. ఇదివరకే ఈ ఆఫీసునకు చేరిన ఎం. ఓ. లకు త్వరలోనే దరఖాస్తుఫారములు పంపబడును.

ప్రిన్సిపాల్,
అగ్రికల్చరల్ కాలేజి, కాలేజి.

యూనియన్ మిషన్ బేసిక్ ట్రెయినింగు స్కూలు, కడప.

(1) పై స్కూలులోని బేసిక్ ట్రెయినింగులో ప్రవేశించుటకు యీ క్రింది సంతకముదారుచే దరఖాస్తులు 26-6-61 వరకు అందుకొనబడును. ఇదివరకే దరఖాస్తుచేసిన వారితో సహా పై శిక్షణలో చేరగోరువారు, ప్రాస్పెక్టస్‌నకు, ఇన్‌టర్వ్యూ కార్డులు పగ్గాలకుగాను 0-50॥ పైసల విలువగల పోస్టు బిళ్ళలు పంపవలెను.

(2) పై స్కూలునకు యీ క్రింది టీచర్లుకూడా కావలెను. (ఎ) బేసిక్ ట్రెయిన్‌డ్ గ్రాడ్యుయేటు (బి) పార్టు టైము సంగీతం టీచరు (సి) పార్టు టైము డ్రాయింగ్ ఇన్‌స్ట్రక్టరు.

ఎన్. బి. అరన్, బి.ఎ.బి.ఇడి.
హెడ్‌మాస్టరు & కరస్పాండెంటు.

సి. పి. డబ్ల్యు. డి. నాగపూరు.

ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు, నాగపూరు, సెంట్రల్ డివిజన్, సి.పి.డబ్ల్యు.డి. నాగపూరు, వారు ఇండియా గెజిటెంటు తరఫున, "హైదరాబాదులో సెంట్రల్ ఆయిల్ సీడ్స్ కమిటీకి సెక్రటేరియట్ బిల్డింగు కట్టుటకు" 21-6-61 తేది మధ్యాహ్నం 3 గంటలవరకు సి. పి. డబ్ల్యు. డి. లో అమోదింపబడి, అర్హుల్ కాంట్రాక్టర్లనుండియు, మరియు స్టేటు పి.డబ్ల్యు.డి., ఎం.ఇ.ఎస్. మరియు రైల్వేలవారిచే ఆమోదింపబడిన వర్గీలోనున్న కంట్రాక్టర్లనుండియు, టెండరు చేసిన అయిటమ్ రేటు టెండర్లు కోరబడుచున్నవి. పని ఎస్టిమేటు మొత్తము రు. 255151. టెండర్లు ఆదివసము మధ్యాహ్నము 3-30 గంటలకు తెరువబడును. ఎర్నెస్టు మొత్తము రు. 6379 లను స్టేటుబ్యాంకు ఆఫ్ ఇండియాలో డిపాజిట్టు చేసి పొందిన చలానా టెండరుతో జతపర్చి పంపవలెను. టెండరు పత్రములు, ఫారములు కావలసినవారు సదరు ఫారముల సెట్టు 1కి॥ రు. 15 వంతున (యీ సొమ్ము తిరుగురాదు) 19-6-61 లేదీ సా॥ 5 గంటలవరకు పై ఆఫీసులో చెల్లించి పొందవలెను. పైన తెలిపిన విధముగా ఎర్నెస్టు సొమ్ము చెల్లించని టెండర్లు బంటనే నిరాకరింపబడును. DA 913(24)/61

సివిల్ ఇంజనీరింగు కాలేజి, మచిలీపట్నం, ఎ.ఎం.బి.ఇ. పరీక్షలు.

(పి.యు.సి.లకు ఇదే చివరి తరుణము)

బి. ఇ. డిగ్రీకి సమానముగా రికగ్నయిజు కావబడిన ఎ.ఎం.బి.ఇ. స్టూడెంట్ షిప్, సెక్షన్ ఎ.బి. పరీక్షలకు సివిల్, మెకానికల్, ఎలెక్ట్రికల్ ఇంజనీరింగ్ శాఖలలో ఆరితేరిన నిపుణులచే సమర్థనీయమైన శిక్షణ ఇవ్వబడుచున్నది. పి.యు.సి., ఇంటర్ (లేక సమానార్హత) బి.ఎ., బి. ఎస్. సి., ఎల్.సి.యి., ఎల్.ఎం.ఇ., ఎల్.ఇ.ఇ. వారికి సం॥ 4, 3, 2 రముల కోర్సులు దేశమంతటిలో హెచ్చు ఫలితముల నిచ్చుచున్న ప్రసిద్ధసంస్థ. మా అధ్యాపక బృందము యొక్క సమర్థతయే మీయొక్క విజయమునకు గ్యారంటీ. ప్రాస్పెక్టస్, అప్లికేషన్ ఫారములకు ప్రిన్సిపాల్ గారి పేర ఒక రూపాయపంపండి.

ఎన్. బి. జ్ఞానప్రకాశం,
ఎం.ఇ., ఎ.ఎం.ఐ.ఇ., ప్రిన్సిపాల్.

Offer One Month Only.
No. 666
Size 10½
FREE one day winding Table Watch Free with every order
Guarantee 5 Years
100% Water & Shock Proof, Center Second,
• 7 Jewels Chrome Rs. 50/-
• 17 Jewels Chrome Rs. 60/-
• 21 Jewels Chrome Rs. 65/-
• 21 Jewels 20 Mic Gold plated Rs. 70/-
SISTA WATCH Co.
P. B. No. 3054. BOMBAY-3

క్రీడారంగం

హైదరాబాద్ లో లీగ్ సోకర్ పోటీల ప్రారంభం

హైదరాబాద్, జూన్ 14: ఆంధ్రప్రదేశ్ ఫుట్ బాల్ సంఘం అధ్వర్యాన మొదటి డివిజన్ లీగ్ టోర్నమెంటు నేడిక్కడ ఫతే మైదానంలో ప్రారంభమైనది.

తొలి పోటీలో గ్రాస్‌హోపర్స్, హెడ్ క్వార్టర్స్ పోలీస్‌ను 4-3 గోలులతో ఓడించారు.

విరామసమయానికి పోలీసు జట్టు 3-2 గోలులతో ఆధిపత్యం వహించి వున్నది. ఇక గోలులు జరిగే ఘోరణి లేదనుకొన్నప్పుడు గ్రాస్ హోపర్స్ ఆటగాడు అహమ్మద్ ఆలీ వడివడిగా రెండు గోలులు చేరాగు.

హైదరాబాద్ లో పోలీసు క్రీడలు

('ఆంధ్రపత్రిక' ప్రతినిధి)

హైదరాబాద్, జూన్ 14: దక్షిణ మండల రాష్ట్రాల పోలీస్ క్రీడోత్సవం హైదరాబాద్ లో వచ్చే నవంబరులో జరుగుతుంది.

మద్రాసు, మైసూరు, కేరళ, ఆంధ్రప్రదేశ్ టీములు పాల్గొంటవి. హాకీ, ఫుట్ బాల్, వాలీబాల్, కుస్తీ, జిమ్నాస్టిక్స్‌లో పోటీలు జరుగుతవి.

అఖిలభారత పోలీస్ ఈత, నీటి ఆటలపోటీలు హైదరాబాద్ లో వచ్చే ఆగస్టులో జరుగుతవి.

వాటికి ఆంధ్రప్రదేశ్ పోలీస్ జట్టును ఎన్నుకొనే నిమిత్తం 24, 25 తేదీలలో ట్రయిల్ పోటీలు జరుగుతవి. అన్ని పోటీలూ ఉస్మానియా విశ్వవిద్యాలయం ఈతకొలనులో జరుగుతవి.

ఆంధ్ర వాలీబాల్ సంఘం

గుంటూరు, జూన్ 14: శ్రీ పి. వాగేశ్వరరావు అధ్యక్షతన గుంటూరు రిక్రియేషన్ క్లబ్‌లో జరిగిన. పూర్వాంధ్రరాష్ట్రం వాలీబాల్ సంఘ సవమ వార్షిక సర్వసభ్య సమావేశంలో క్రింది కార్యకర్తలు ఏకగ్రీవంగా ఎన్నికైనారు.

అధ్యక్షులు: శ్రీ యర్లగడ్డ శివరామ ప్రసాద్.

కార్యదర్శి: శ్రీ కె. వై. నారాయణ.

ఉపాధ్యక్షులు: శ్రీయుతులు ఏ. వెంకటరామయ్య, ఎస్. శ్రీహరిరావు, టి. సుబ్బరామయ్య, కె. శివప్రసాద్, ఎస్. వి. రామిరెడ్డి, పి. రామజోగీశ్వరరావు, జి. పి. బాబూరావు, ఎస్. దుర్గాప్రసాద్, పి. నాగేశ్వర రావు.

గౌరవ కార్యదర్శి: కె. వి. కృష్ణారావు నాయుడు.

సంయుక్త కార్యదర్శులు: ఎస్. ముస్తాన్‌రావు, బి. నారాయణ సింగ్.

గౌరవ కోశాధికారి: శ్రీ టి. రత్తయ్య.

కార్యవర్గంలో క్రిందిసంస్థలకు స్థానమివ్వబడింది:

గుంటూరు రిక్రియేషన్ క్లబ్, స్పోర్ట్స్ యూనియన్, ఎమెచూర్ ఎథ్లెటిక్ అసోసియేషన్, గాంధీజీ మెమోరియల్ క్లబ్, యూత్ లీగ్, అగ్రహారం బాయిస్ క్లబ్, డిస్పోర్ట్స్ టోర్నమెంట్ కమిటీ, ఎన్. ఎ. ఆర్. మెమోరియల్ (ఇవన్నీ గుంటూరులో నివి); నీలీ వాలీబాల్ క్లబ్, నరసరావుపేట, డిస్పోర్ట్స్ మెన్ క్లబ్, కర్నూలు, బ్లాక్ పర్ల్స్, ఏలూరు.

ఉస్మానియా విశ్వవిద్యాలయం

ఎం. ఏ, బి., టెక్ పరీక్షా ఫలితాలు

హైదరాబాద్, జూన్ 15: ఉస్మానియా విశ్వ విద్యాలయంలో బి. టెక్ 1 2 3 4 సంవత్సరాల పరీక్షాఫలితాలు ఇవి:

మొదటి సంవత్సరం

గెలుపు:—3 4 5 6 7 9 14 15 18 19 21 23 25 26 27 28 30 వ నెంబరు పరీక్ష పూర్తి చేశారు.

రెండవ సంవత్సరం

గెలుపు:—31 32 35 37 38 39 40 41 42 43 44 45 46 48 49 51 54.

మూడవ సంవత్సరం

గెలుపు:—57 59 62 63 64 65 66 67 69 70 72 74 78 79 81 82 83 84 85 86 87 89 90 91 92 93 94 97 101 102 103.

నాల్గవ సంవత్సరం

రెండవ తరగతి:—105 6 7 8 9 10 11 12 15 17 18 19 20 21 23 24 25 26 27 28 29 30.

ఎం. ఎస్‌సి. ఫలితాలు

ఎం. ఎస్‌సి. (ప్రీవియస్) బాటన్నీ

1 2 3 4 5 6 7 8 9 10 11 13 14 15 16 18 19.

ఎం. ఎస్. సి. (ఫైనల్) బాటన్నీ

మొదటి డివిజను: 148 149 144

రెండవ డివిజను: 140 41 42 45 46 47 50.

మూడవ డివిజను: 135 36 37 38 39 43.

ఎం. ఎస్. సి. (ఫైనల్) కెమిస్ట్రీ

మొదటి డివిజను: 157 153 159 168 158 160.

రెండవ డివిజను: 151 52 54 55 56 61 62 63 64 65 66.

ఎం. ఎ. (ప్రీవియస్) హిందీ

301 2 3 4 5 6 7 8 9 10 11 12 13 14 15 16 17 18 19 20 21 23 24 26 27 28 31 32 33 34 35 37.

ఎం. ఏ. (ఫైనల్) హిందీ

మొదటి డివిజను: 39 33 35 52 27.

రెండవ డివిజను: 28 29 30 31 32 34 36 37 38 40 43 45 49 57 58.

మూడవ డివిజను: 41 42 44 48 50 53 55 59.

ఎం. ఎ. (ప్రీవియస్) పొలిటికల్ సైన్సు

622 23 24 25 26 27 28 29 30 31 32 34 35 36 38 39 40 41 42 43 44 45 46 47 48 49 50 51 54 56 57 61 62 64 66 68 69 71.

ఎం. ఏ. (ఫైనల్) పొలిటికల్ సైన్సు

మొదటి డివిజను: 205 8 17 20 21.

మూడవ డివిజను: 203 6 7 9 10 11 15 16 22.

ఎం. ఏ. (ప్రీవియస్) తెలుగు

365 67 68 69 70 71 72 73 74 75 76 77 78 79 80 81 82 83 84 85 86 87 88 91 94 97 99 401 2 3 4 5 8 9 10 11 15 18 22 23 25 28 30 32 33 36 40.

భారతప్రభుత్వ గోవా విధానం మారాలి

పోర్చుగల్ పట్ల సౌమ్యధోరణి 'చెవిటివాని ముందు శంఖు': అహ్మదాబాద్ సభ హెచ్చరిక

అహ్మదాబాద్, జూన్ 14: నేటి సాయంకాలం ఇచట గోవా స్వేచ్ఛా సమరానికి ఏర్పాటైన జాతీయ ఫుద్యమ సమితి ఒక బహిరంగ సమావేశాన్ని ఏర్పాటుచేసింది. 1961 లో డయూ, దమన్, గోవాలకు విముక్తి కలిగించటానికి భారతీయుల కృతనిశ్చయాన్ని వెల్లడిచేస్తూ సమితి ఒక తీర్మానం చేసింది.

భారతదేశం అనుసరించే పద్ధతి నిరసన పోర్చుగీసు ప్రభుత్వం ముందు చెవిటివానిముందు శంఖం వూదినటు వుంది. భారతీయుల ఓర్పు అంచు చివరివరకూ వచ్చిందని తీర్మానం తెల్పింది. భారతదేశం ప్రజల భావాలను గురించి తివపద్ధతిని త్వరలో మార్చుకోవాలని తీర్మానం హెచ్చరించింది.

దాద్రా, నాగర్ హవేలీలను భారత యూనియన్ లో చేర్చుకోవలసిందిగా ఆ రెండుదేశాల ప్రతినిధులు భారత ప్రభుత్వాన్ని కోరియున్నారు. భారత ప్రభుత్వంవారి కోరికను నెరవేర్చాలని తీర్మానం విన్నవించింది.

ఈ బలపరాజ్యాలను పోర్చుగీసు అధికారంనుండి విడిపించటానికి భారతదేశం సాగిస్తున్న పోరాటం కేవలం ఆ దేశాలకు సహాయపడటం మాత్రమే కాదని, బలపత్వం, నిరంకుశత్వం రూపురూపటంలో పురోగమిస్తున్న యీ వక్రప్రపంచానికి సాయపడటమేనని తీర్మానం విశదం చేసింది.

భారత్ పై ఖరికి మహారాష్ట్ర పి. ఎస్. పి. నిరసన

బొంబాయి, జూన్ 14: మహారాష్ట్ర ప్రజా సోషలిస్టుపక్షం స్థాయి సంఘం గోవా దాస్యవిముక్తికి భారత ప్రభుత్వం అనుసరిస్తున్న నిష్ప్రయోజన కరమైన పిరికిపద్ధతిపట్ల నిరసన తెల్పుతూ నేడొక తీర్మానం చేసింది.

భారతప్రభుత్వం అనుసరిస్తున్న మెత్తనివైఖరి పోర్చుగీస అధికారాన్ని అణగద్రొక్కలేదని, త్వరలో గోవా విముక్తికి పోరాడుతున్న భారతీయుల మార్గంలోవున్న అడ్డులకులను తొలగించాలని తీర్మానం విన్నవించింది. అలా చేయలేని పక్షంలో ప్రభుత్వం పోలీసు చర్యకు పూనుకోవటం తప్పనిసరి అని తీర్మానం తెల్పింది.

జాతి విభేదములచూపే ముస్లింలీగ్, హిందూ పక్షాలను రూపుమాపటానికి ఒకవంక ప్రయత్నిస్తూ, వేరొకవంక సంఘసంస్కరణలకు ముస్లిం, హిందూ లేధంలేకుండా సంఘ సేవకులంతా పూనుకోవాలని, జాతి సమైక్యతకు పాటుపడాలని స్థాయిసంఘ పోరాట తీర్మానంలో పిల్లుడిచేసింది.

ఆల్జీరియా చర్చలు 15 రోజులువాయిదా

ఫ్రెంచి నిర్ణయం: ఆల్జీరియన్ల అసమ్మతి

ఎవియన్, జూన్ 18: ఆల్జీరియా సమస్యపై ఉభయులకు సర్వసంధం కుదరనందున ఇక్కడ జరుగుతున్న శాంతి చర్చలు కొన్ని వారాలపాటు వాయిదా పడుతున్నవని ఫ్రెంచి ప్రతినిధి ఒకరు నేడు అన్నారు.

చర్చలలో 12 పార్టు సమావేశమయినా సర్వసంధం సాధ్యంకాలేదు. పైగా గతవారం అంతా తిరిగి అల్లర్లు ప్రజ్వలించాయి.

శాంతిచర్చలు 12.15 రోజులపాటు వాయిదా వేసినట్లు ఫ్రెంచి ప్రతినిధి వర్గనాయకుడు లూయి జోక్స్ ప్రకటించారు. ఈ లోగా తిరిగి ఆలోచించుకోవడానికి అవకాశం ఇచ్చినట్లవుతుందని పేర్కొన్నారు. తమకు సంబంధించినంతవరకూ శాంతిపునః స్థాపితం కావడమే లక్ష్యమన్నారు.

విలేఖరుల ప్రశ్నలకు సమాధానమిస్తూ ఆల్జీరియా ప్రతినిధులు ఫ్రెంచి ప్రతిపాదనను పరిశీలించినట్లు తెలిపారు. క్రొత్తగా సమావేశం జరిగేస్థలాన్ని ఎన్నుకోవడంలో చిక్కేమీ వుండదని సూచించారు.

చర్చలు నిలుపుచేయడానికి ఆల్జీరియా ప్రతినిధివర్గం ఇష్టపడదని వారితిరస్కరణ ఒక ప్రతినిధి చెప్పారు. సమావేశం కొనసాగింపుకు తాము చేసిన ప్రతిపాదనలను ఫ్రెంచి ప్రతినిధులు నిరాకరించి వాయిదా వేశారని వివరించారు.

పారిస్‌లో ఆల్జీరియన్ ముస్లిములు, ఆఫ్రికన్లు, నివసించే ఒక హోటల్ వద్ద ప్లాస్టిక్ బాంబు నేడు పేలింది. 19 మంది గాయపడ్డారు.

బ్రిటిష్ మంత్రితో కబీర్ చర్చలు

లండన్, జూన్ 12: ఇండియా ఆఫీసులోని గ్రంథభాండాగారం ధనిత వ్యాన్ని గురించి చర్చించటానికి వచ్చిన భారతి సంస్కృతీ వ్యవహారాలమంత్రి ఆచార్య హుమాయూన్ కబీర్ ఇవ్వాళ బ్రిటిష్ కామన్వెల్తు సంబంధాల మంత్రి డంకన్ శాండీస్‌ను భోజనసమయంలో కలుసుకొని మాట్లాడారు. వారిద్దరూ కలిసి భోజనంచేశారు.

రూపవాణి పత్రిక సంపాదకుని మృతి

మద్రాసు, జూన్ 14: సినిమా మాస పత్రిక యజమాని సంపాదకులు అయిన శ్రీ పి. వీరాస్వామయ్య ఇటీవల కొంతకాలంగా అస్వస్థులైవుండి జూన్ 8-న మృతిచెందారు. వీరు ఇప్పటికి 20ఏళ్లుగా ఈ పత్రికను నిర్వహిస్తూవచ్చారు. వీరి వయస్సు 48 సం॥లు.

క్రికెట్

[తెలుగులో వార్తలు: ఉ॥ 7; మ॥1-50; సా॥ 7.
ఆంగ్లంలో వార్తలు: ఉ॥ 8; మ॥1-30; సా॥ 6; రా॥ 9]

శనివారం, జూన్ 17:

హైదరాబాద్ (ఎ)

(405.4 మీటర్లు)

ఉ॥ 6-30 సుప్రభాత్ 6-40 భక్తి రంజని 7-15 విజయవాడవలె 7-45 సంగీత శిక్షణ 8-15 హిం. వా. 8-30 బృందగానం.

మ॥ 12-30 కార్మికుల కార్యక్రమం 1-00 వనితావాణి 1-30 లలిత్ సంగీత్ 2-00 శాస్త్రీయ సంగీత్ 2-10 ఉ. వా. 2-20 ఆలీ అక్బర్ ఖాన్: సరోద్ 3-45 బాలానందం.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు 6-05 ప్రాంతీయ వా. 6-15 కన్నడ శ్రోతలకు 7-15 ఉర్దూలో కార్యక్రమం 7-40 ప్రసంగము 7-45 మా స్వతాయే బదల్ రహీ హైయూ ప్రతినిధి(హిందీ) ప్రసంగము 7-55 శ్రోతల ఉత్తరాలకు జవాబులు 8-10 విరామ సంగీతం 8-15 కె. ఎమ్. డి మింగో వయోలిన్ 8-40 విరామ సంగీతం 8-45 నేటి ప్రసంగము 9-15 ఉ. వా. 9-30 అఖిలభారత సంగీత కార్యక్రమం 11-00 వాతావరణ సూచన.

హైదరాబాదు (బి)

(49.02 మీటర్లు)

ఉ॥ 6-30 హైదరాబాదు ఎ వలె.

మ॥ 12-30 హైదరాబాద్ ఎ వలె 2-10 వయోలిన్ : నిలయవిద్వాంసుడు 2-20 ఎ వలె 3-45 ఎ వలె.

(60.12 మీటర్లు)

సా॥ 6-00 ఎ వలె 6 - 15 గ్రామస్థుల కార్యక్రమం 7-15 గ్రామస్థుల కార్యక్రమం 7-30 ఎ వలె 7-45 ప్రాణికి సుగమ సంగీత్ 7-55 ఎవలె 9-15 వాటిక 9-30 ఎవలె 11-00 ప్రసార సమాప్తి.

విజయవాడ

(357.1 మీటర్లు)

ఉ॥ 6-30 సుప్రభాతం 6-40 భక్తి రంజని 7-15 శిష్ట శ్రీరామమూర్తి: వీణ 7-45 సంగీత శిక్షణ 8-15 హిం. వా. 8-30 ప్రసార సమాప్తి.

మ॥ 12-30 కార్మికులు కార్య. 1 'వనితావాణి' 1-30 డి. కె. పట్టమ్మాళ్ 2 బొమ్మరిల్లు, పిల్లల కార్యక్రమం.

సా॥ 6 స్థానిక ప్రకటనలు 6-65 ప్రాం. వా. 6-15 గ్రామస్థుల కార్య. 7-15 గ్రామ. కార్య. 7-30 పుస్తక సమీక్ష 7-43 ఫిల్మ్ సంగీతం 8 శిష్టు శ్రీరామశాస్త్రి: వీణ 8-40 లలిత సంగీతం 9-15 కండపెంబేరము; చారిత్రక నాటిక 9-30 అఖిల భారతి సంగీత కార్యక్రమం 11 ప్రసార సమాప్తి.

మద్రాస్ (ఎ)

(416.7 మీటర్లు)

ఉ॥ 6-55 మంగళగానం 7-00 తుది ప్పాడల్ గళ 7-10 నేటి కార్యక్రమ వివరణ 7-15 త. వా. 7-30 ఎమ్. వి. పరాస్వామి, గోటు వాద్యం 7-45 రేడియో కెయిదిమలర్ 8-00 మధుర గీతం.

మ॥ 1-30 గానమంజరి 1-40 హిం. వా. 1-50 గీతమంజరి 2-00 త. వా. 2-10 వయోలిన్ ద్వయం నిలయవిద్వాంసులు 2-30 కె. ఎస్. రాజం అయ్యంగార్.

సా॥ 5-30 మీనాక్షి రామకృష్ణన్ 6-05 ప్రాంతీయ కెయిదిగల్ 6-15 గ్రామస్థులకు 7-15 త. వా. 7-30 పాపనాశం శివన్ కృతులు: 8-00 ఎ. కుప్పుస్వామ్యం వీణ 8-40 వాద్యసంగీతం 8 45 వాద్యగోష్ఠి

బల్గేరియాలో తిరుగుబాటు?

నలుగురు సైనికాధికారుల బర్తరఫు : జర్మన్ రేడియో కథనం

బాన్, జనవరి 14: బల్గేరియన్ కమ్యూనిస్టుపార్టీ ప్రస్తుత నాయకత్వాన్ని తొలగించటానికి గాను తిరుగుబాటు చేసిన కమీషనం నలుగురు బెల్జియన్ సైనికాధికారులను బర్తరఫు చేసినట్లు తెలుస్తున్నదని పశ్చిమ జర్మనీలోని ఒక కమ్యూనిస్టు వ్యతిరేక రేడియో ప్రసార సంస్థ నేటి రాత్రి ప్రకటించింది.

రెండవ సైనికదళి కమాండర్ జార్జియాల్, యుద్ధ కళాశాల ప్రధానాధికారి జనరల్ ట్రాన్స్కీ, దేశీయాంగ శాఖ సైనిక దళాల ప్రధానాధికారి జనరల్ కరకఫనోల్ పోలీసుశాఖ ప్రధానాధికారి జనరల్ కిల్బాస్టోయ్ నోవ్‌లు ధర్తరఫు కావడినట్లు తెలుస్తున్నదని ఈ రేడియో ప్రకటించింది.

మైసూరుకు 25 వేల టన్నుల ఆంధ్రబియ్యం

కేంద్రంచే కేటాయింపు

బెంగుళూరు, జూన్ 13: 25 వేల టన్నుల మామూలురకం బియ్యం, 5 వేల టన్నుల మేలురకం ఆంధ్ర బియ్యం మైసూరు రాష్ట్రానికి కేంద్రప్రభుత్వం కేటాయించింది. రాష్ట్రంలో బియ్యం సప్లయి తక్కువగావున్న మూసాలలో ఈ కోటాను విడుదల చేస్తారు.

సహకార సంఘాలద్వారాను, చౌకధరల దుకాణాల ద్వారాను విక్రయించేందుకు ఈ బియ్యాన్ని అవసరప్రాంతాలకు కేటాయిస్తారు. ఈ బియ్యం సప్లయి వల్ల బజార్లలో బియ్యం ధరలు విపరీతంగా పెరగకుండా చూడటం సాధ్యమని ప్రభుత్వం భావించింది.

గుడివాడ ఆంధ్రకేసరి నగరిలో యువజన కాంగ్రెసు శిక్షణశిబిరాన్ని ప్రారంభిస్తూ శ్రీ సంజీవరెడ్డి ఉపన్యసిస్తున్న దృశ్యం

దేశాభివృద్ధి కృషికి తోడ్పడండం పంచాయతీ అధ్యక్షుల బాధ్యత

శ్రీకాకుళంజిల్లా సభలో శ్రీయుతులు అల్లూరి, సంజీవరెడ్డి ప్రభృతుల ఉద్బోధ

[ఆంధ్రపత్రిక ప్రతినిధి]

శ్రీకాకుళం, జూన్ 13: అంగ, అర్థబలాలు రెండింటినీ చక్కటపట్టాలుగా వినియోగించినప్పుడే దారిద్ర్యనిర్మూలన, దేశాభివృద్ధి సాధ్యం కాగలదనీ, దీని కనుగుణంగా పంచాయతీ అధ్యక్షులు కృషిచేయవలసి ఉన్నదనీ నిన్న సాయంకాలం ఇక్కడ జరిగిన శ్రీకాకుళంజిల్లా పంచాయతీ అధ్యక్షుల సమావేశంలో ప్రసంగిస్తూ ఆంధ్రప్రదేశ్ పబ్లిక్‌వర్క్స్ శాఖ మంత్రి శ్రీ అల్లూరి సత్యనారాయణరాజు విజ్ఞప్తి చేశారు. పంచాయతీ ఎన్నికలలో సాధ్యమైనంతవరకు పోటీలను నివారించకోరుతూ, గ్రామాభ్యుదయానికి కృషిచేసేవారిని ఎన్నుకోవలసినదిగా సలహా ఇచ్చారు.

ఆరోగ్యశాఖా మంత్రి శ్రీ పి. వి. జి. రాజు సభకు అధ్యక్షత వహించారు.

జిల్లా పరిషత్తు తరఫున ఉపాధ్యక్షుడు శ్రీ కె. పున్నయ్య కాంగ్రెస్ అధ్యక్షునికి, మంత్రులకు స్వాగతం చెప్పారు.

శ్రీ పి. వి. జి. రాజు ఇలా చెప్పారు. "పంచాయతీ రాజ్యం తిరస్కృతి జరిగేలోగా క్రొత్త వాతావరణం ఏర్పడింది. వికేంద్రీకరణవల్ల స్థానిక సమస్యలను స్థానికంగానే పరిష్కరించుకొనే పాత పద్ధతి చిక్కింది. ఆరోగ్యశాఖ సంబంధించినంతవరకు యీ ఆరోగ్య సమస్య చాలా వెనుకబడి ఉంది. ఆరోగ్య పథకాల అమలుకు సెస్సు విధించి, పంచాయితీల ద్వారా యీ ప్రణాళికల అమలుకు వినియోగించాలని కేంద్ర వైద్యమండలి నిర్ణయించింది. దీనికి సంబంధించిన బిల్లును 1962 [illegible] బడ్జెట్ సమావేశంలో ప్రవేశపెట్టదలచాము. [illegible] పన్నులను అధికం చేస్తున్నారన్న స్వతంత్రపార్టీ విమర్శను ప్రస్తావించి మన సౌకర్యాలకోసం మనమే పన్నులను విధించుకొంటున్నామన్నారు.

పబ్లిక్ వర్క్స్ శాఖా మంత్రి శ్రీ అల్లూరి సత్యనారాయణరాజు ఇలా ప్రసంగించారు. "ఆంధ్రలో వెనుకబడిన వాటిలో లెక్క కట్టబడిన శ్రీకాకుళం జిల్లాలో పంచాయతీరాజ్య సదస్సు జరగడం చాలా సంతోషం అఖిల భారతంలో పరిపాలనా పక్షమైన కాంగ్రెస్ పార్టీ అధినేత వచ్చిన సందర్భంగా ఈ సభను ఏర్పాటు చేసినందుకు మిత్రుడు శ్రీ లెండి కూర్మన్నను అభినందిస్తున్నాను.

"వికేంద్రీకరణ సిద్ధాంతాన్ని గాంధీ మహాత్ముడు మనకు యిచ్చినప్పుడే చేసిన ప్రబోధం చేసినా స్వాతంత్ర్యం లేనందున దీనిని మనం అమలు చేసి కొనలేకపోయాం. వికేంద్రీకరణవల్ల స్వరాజ్య సిద్ధాంతాన్ని ప్రజలకు అందజేయగలుగుతాం, ప్రజల ఆర్థిక పరిస్థితిని మెరుగుపరుస్తాం అనే ఆశయంతో, భావంతో అప్పటి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి యీ పంచాయతీ రాజ్యాన్ని ఏర్పాటుచేశారు. ఈ జిల్లా పరిషత్తు ఆధ్వర్యంలో సాగుతున్న కృషి ఎంతో బాగుంది; ఇందుకు ఎంతో ఆనందంగా ఉంది. శ్రీకాకుళంజిల్లా అభివృద్ధిలో స్వయం సంతృప్తి పొందడం ఎంతో సంతోషం, మీకు మూసహాయం ఉంటుంది.

పంచాయతీ అధ్యక్షులు ఒక విషయం గమనించాలి. శాసన సభ్యుడుగానైనా, పరిషత్తు అధ్యక్షుడుగానైనా ఎన్నిక కావడంకన్నా పంచాయతీ అధ్యక్షుడుగా ఎన్నిక కావడం కష్టం. నేడు పంచాయతీసమితి అధ్యక్షులకు ఎక్కువ అధికారాలు వస్తున్నాయి. శాసన సభ్యత్వంకన్నా సమితి అధ్యక్షుపదవినే శాసనసభ్యులు కోరుతున్నారు.

పంచాయతీ ఎన్నికలు పోటీలేకుండా జరగడం శ్రేయస్కరం. పోటాపోటీల వల్ల అనేక సమస్యలుతలెత్తుతాయి. అలా కాకుండా సాధ్యమైనంతవరకు ఏకగ్రీవంగా ఎన్నికలు జరుపుకోకోర్తాను. పంచాయతీ ఎన్నికలు పార్టీల ప్రాతిపదికపై జరగరాదు. గ్రామాభ్యుదయానికి హృదయపూర్వకంగా కృషి చేసేవారిని, విశాలదృక్పథం గలవారిని ఎన్నుకోవలసినదిగా కోరుతున్నాను."

పరిశ్రమలు అభివృద్ధి చెందవలసిన అవసరాన్ని వివరిస్తూ ఒక్కవ్యవసాయంపైనే దేశం [illegible] లేదనీ, వ్యవసాయాధారిత పరిశ్రమలను అవలంబించాలనీ అన్నారు. గ్రామాలలో పశుసంపద అభివృద్ధికి కృషి జరపాలని విజ్ఞప్తిచేశారు. తమకర్తవ్యం అధ్యక్షుడుగా ఉండడం, ఆఫీసులో కూర్చోవడం, ఉద్యోగులపై పెత్తనం చెయడం మాత్రమే కాదనీ సంఘ సమావేశకిని, అంగబలాన్ని వినియోగించి దారిద్ర్య నిర్మూలనకు, దేశాభివృద్ధికి కృషి చేయవలసిన బాధ్యత ఉన్నదని గుర్తించాలన్నారు. అంగబలం, అర్థబలాలను తోడించి తీసుకువెళ్లి, ఉత్పత్తిని పెంచాలని కోరారు.

ఆర్థికమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి యిలా చెప్పారు "ఉన్న వసతులను వినియోగించుకొనలేక పోవడంవల్ల శ్రీకాకుళంజిల్లా వెనుకబడి ఉంది. ఈ ప్రాంతం అభివృద్ధికి ముఖ్యంగా స్థానిక సంస్థలు కృషి చేయాల్సిఉంది. పంచాయతీలు, పంచాయతీసమితి, జిల్లా పరిషత్తులు, యీ మూడూ సమన్వయంగా పని చేసేందుకు చట్టంలో కీలు కల్పించుకొన్నాం. రాయలసీమలోను, తెలంగాణాలోను, శ్రీకాకుళం వంటి వెనుకబడిన ప్రాంతాలు కొన్నిటిలో ఆర్థిక లోపంవల్ల పంచాయతీలు, సమితులు బాగా పనిచేసేవీలు లేకపోతోంది. కాని మిగతా ప్రాంతాలన్నిటిలోను-ముఖ్యంగా తూర్పు, పశ్చిమగోదావరి జిల్లాలలోను, గుంటూరులో కొంత భాగంలోను పంచాయతీలు ఎంతో బాగా పనిచేస్తున్నాయి.

"పంచాయతీలకు భూమి మిశ్రమ యివ్వకూడదా అని అడుగుతున్నారు. ఈ శిస్తు పూర్తిగా పంచాయతీలకు యివ్వవలసిందనే నా అభిప్రాయం కాని, భూమి శిస్తువల్ల మన రాష్ట్రంలో 10-12 కోట్ల రూపాయలు మాత్రమే మనకుంది. గ్రామాలు అభివృద్ధిపొందాలే కాని రాష్ట్రప్రభుత్వం చేసేదా, పంచాయతీ చేసేదా అన్నది ముఖ్యంకాదు.

"నేడు గ్రామాలు కోరుతున్నంత ఎరువులు, నీరు పరఫరా చేయగలిగితే దేశంలో పంట రెట్టింపు ఔతుంది. అయితే ప్రస్తుతం ఉన్నదానిని సద్వినియోగంచేసి కోవాలి. ప్రస్తుతం మన అవసరాలకు పరిపోయే ధనంలేదు కాని యిందువల్ల నిరాశచెందకుండా ఉన్నంతలో అభివృద్ధిని క్రమంగాసాధించాలి."

సహకార వ్యవసాయ ప్రాముఖ్యతను వివరిస్తూ, దీనిలో బలవంతం అనేది లేదని స్పష్టంచేశారు. దీనిలో రాజకీయాలను తీసుకు రాకూడదన్నారు.

కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ నీలం సంజీవరెడ్డి యిలా మాట్లాడారు. "నాకెప్పుడు పంచాయతీ అనుభవం లేదు; బ్రిటిషు హయాంలో పంచాయతీ అధ్యక్షులకు గౌరవం లేదు; కేవలం దస్తూరుమాత్రం చేసేవారుగా ఉన్నారు. జిల్లా పరిషత్తు సమన్వయ సంస్థ మాత్రమే. అభివృద్ధి కార్యక్రమాలన్నీ పంచాయతీల ద్వారానే జరిపించాలన్నది వికేంద్రీకరణ మూలసూత్రం. అంధ్రలో పంచాయతీ పాలనావిధానాన్ని పరిశీలించకపోయినా రాజస్థాన్‌లోని విధానాన్ని పరిశీలించాను. రాజస్థాన్‌లో కన్నా మన వికేంద్రీకరణ చట్టం ముందంజవేసింది. ఈ వికేంద్రీకరణవల్ల మనదేశంలో మహా విప్లవం సాగుతోంది.

"గ్రామాలలో ప్రజావసరాలను తీర్చడమే తమ లక్ష్యంగా పంచాయతీ అధ్యక్షులు కృషిచేయాలి. అధునాతన నాగరికత యిస్తున్న జ్ఞానాన్ని వినియోగించి దేశాభివృద్ధికి పాటుపడడం నేర్చుకోవాలి."

ఆణ్వస్త్ర పరీక్షల సంగతి తేలితే నిరాయుధీకరణ

పాశ్చాత్యుల వైఖరి: బ్రిటిష్‌మంత్రి ప్రకటన

వాషింగ్టన్, జూన్ 14: "నిరాయుధీకరణ సమస్యపై సోవియట్ కూటమితో ఒప్పందం కుదుర్చుకోవాలని బ్రిటన్ అమెరికలు ఒక నిర్ణయానికి రావాలంటే [illegible] పరీక్షలు నిషేధం పై మనం ఒప్పందం కుదిరేలా అని బ్రిటిష్ విదేశాంగ మంత్రి లార్డ్ హోం నిన్న ఇక్కడికి రాగానే చెప్పారు. తాను అమెరికా విదేశాంగ మంత్రి రస్క్‌తో లావోస్, బెర్లిన్, అణ్వస్త్ర పరీక్షల నిషేధం ఈ మొదలైన సమస్యలు చర్చిస్తామని చెప్పారు. నిన్న అమెరికా ప్రభుత్వ జాతీయ భద్రతా మండలిలో అణ్వస్త్రాల విషయంలో అమెరికా విధానం చర్చించబడినట్లు తెలిసింది.

ఒప్పందం కుదురుతుందన్న ఆశ ఆట్టే లేకపోయినా జినీవాలో అణ్వస్త్ర పరీక్షల నిషేధం సమస్యను బ్రిటన్ అమెరికా రష్యాల చర్చలు కొనసాగించాలని కృశ్చేవ్, కెనడీలు నిర్ణయించుకొన్నారని కొడానికి ఆస్కారం కనిపిస్తోందని అభిజ్ఞులంటున్నారు.

ఐసెన్‌హోవర్ ప్రకటన

మాజీ అమెరికా అధ్యక్షుడు శ్రీ ఐసెన్‌హోవర్ మాట్లాడుతూ అణ్వాయుధ పరీక్షలవిషయం ఎంతో కాలం ఎటూ తేల్చకుండా అమెరికా వుంచలేదని చెప్పారు. ఈ విషయంపై సంభాషణలు జరుపుతూ కాలం గడుపుతూంటే, రష్యన్లు ఎవరికీ తెలియకుండా అణ్వస్త్ర పరీక్షలను జరుపుతూంటారని శ్రీ ఐసెన్‌హోవర్ వ్యక్తిగత విలేఖరులతో అన్నారు. అట్లా కాకుండా పరీక్షలకొక తేదీ నిర్ణయించాలని చెప్పారు.

ఇటలీచే రష్యా ప్రతిపాదనల తిరస్కృతి

అణ్వస్త్ర పరీక్షల నిషేధాన్ని అదుపు చేయడంకొరకు ఏర్పాటుచేసే ఏసంఘంలో నయినా సభ్యదేశాలకు వీటో అధికారంవుండాలని రష్యా చేసిన ప్రతిపాదనలను తిరస్కరించడంలో ఇటలీప్రధాని ఏమిలియో దాన్‌ఫని నేడు పాశ్చాత్య నాయకులతో ఏకీభవించారు.

అమెరికా అధ్యక్షుడు శ్రీ కెన్నెడీతో జరిపిన చర్చలానంతరం శ్రీ ఫనీ నేడు పాశ్చాత్య నాయకులతో ఏకీభవించారు.

అమెరికా అధ్యక్షుడు శ్రీ కెన్నెడీతో జరిపిన చర్చలఅనంతరం శ్రీ ఫనీ పత్రికా విలేఖరులతో మాట్లాడుతూ ఈ చర్చలు తమ రెండు దేశాలకు ఎంతో లాభదాయకం కాగలవన్నారు.

6½ గంటల్లోనే ఉక్కు తయారీ

భిలాయ్ ఫ్యాక్టరీ అపూర్వ విజయం

న్యూఢిల్లీ, జూన్ 14:—ఉక్కు తయారీలో భిలాయ్ ఉక్కు కర్మాగారం పద్దు ఒక అపూర్వ విజయం సాధింపబడ్డట్లు నేడిక్కడికి అందిన సమాచారాన్నిబట్టి తెలుస్తున్నది. భారతి ఉక్కు పరిశ్రమ చరిత్రలో యిది ఒక అద్భుత ఘటన (రికార్డు) గా భావిస్తున్నారు.

మే 23 న భిలాయ్‌లో 6 గంటల 35 నిముషాల్లో ఉక్కు తయారు చేశారు. ఓపెన్ హార్త్ ఫర్నేస్‌లో యీ ఉక్కు తయారు చేయటానికి మామూలుగా 11-12 గంటలు పడుతుంది.

బ్రహ్మాండమైన పరిమాణం గల 250 టన్నులయినా కొలిమిలో ఉక్కు నుయింత స్వల్ప వ్యవధిలో తయారు చేయటం అద్భుతమైన విజయంగా భావిస్తున్నారు. ఆరోజున 259 టన్నుల వేడి వేడి ఉక్కును రాబట్టారు.

బడికిపోతున్న బాలిక నెక్లెస్ చోరీ

ముఠాతో ఘర్షణలో ఇద్దరు పోలీసులకు గాయాలు

కలకత్తా, జూన్ 15:

కలకత్తా తూర్పుప్రాంతంలోని తెలియఘట్టావద్ద నిన్న ఒక ముఠాతో జరిగిన ఘర్షణలో పోలీసు బృందానికి చెందిన ఒక సార్జెంటు యింకో కానిస్టేబుల్ గాయపడ్డారు.

తీవ్రంగా గాయపడ్డ కానిస్టేబులును ఆస్పత్రిలో చేర్చారు.

బడికిపోతున్న ఒక బాలిక నెక్లెస్‌ను కాజేశారనే ఆరోపణపై పోలీసులు ముగ్గురిని అరెస్టుచేశారు. ఆ ప్రాంతంలో మరో రెండు అరెస్టులు జరిగినమీదట వారి ముఠా తాలూకు కొందరువ్యక్తులు పోలీసు బృందంమీద ధాడి చేశారు.

ఆత్మహత్యకు యత్నించినట్లు గోపాలన్‌పై నేరారోపణ

నిర్బంధంలో ఉంచాల్సిందిగా మేజిస్ట్రేట్ ఉత్తర్వు: మేనేజ్‌మెంట్‌లో విచారణకు విజ్ఞప్తి

కొట్టాయం, జూన్ 14: అమరావతి నిర్వాసితుల సమస్యపై గత తొమ్మిదిరోజులుగా నిరశనదీక్షకు పూనుకున్న శ్రీ ఎ. కె. గోపాలన్‌ను నేడు కొట్టాయం జిల్లా మేజిస్ట్రేటు శ్రీమతి పి. జానకి అమ్మ ఆస్పత్రిలో సందర్శించి ఆయన నిర్బంధంలో వున్నట్లు ప్రకటించారు. ఐ. పి. సి. 309 సెక్షన్ క్రింద (ఆత్మహత్యా ప్రయత్నం) ఆయనను అరెస్టు చేశారు. విచారణ పేర మేజిస్ట్రేట్ జరుగుతుందని గోపాలన్‌కు మేజిస్ట్రేట్ తెలియపర్చారు.

ఆస్పత్రిలో శ్రీ గోపాలన్ తమ అనుమతిమీదనే మందు, గ్లూకోజు పుచ్చుకున్నారని త్రివేండ్రంలోని అధికారవర్గాలు తెలియజేస్తున్నాయి. కాని ఈ వార్త తప్పని, కొట్టాయంలో శ్రీ గోపాలన్ చెంతనున్నవారు అంటున్నారు. శ్రీ గోపాలన్ పడుకొనివున్న గది ముఖద్వారావద్ద ఇద్దరు పోలీసులు కాపలా వున్నారు. ఆయనను చూచుటకు ఎవరికీ అనుమతివ్వడంలేదు. కేరళ కమ్యూనిస్టు పార్టీ కార్యదర్శి శ్రీ ఎమ్ ఎన్. గోవిందన్ నాయర్ కుమారుడు కొట్టాయం కలెక్టరు కార్యాలయంవద్ద పికెటింగ్ చేయ నిశ్చయించినట్లు తెలుస్తోంది.

కేరళ లెజిస్లేచర్ కాంగ్రెస్ పార్టీ నేటి సాయంత్రం త్రివేండ్రంలో సమావేశమయి రాష్ట్ర వ్యవహారాలు, హోంశాఖల మంత్రులతో ఒక చిన్న సంఘాన్ని నియమించినట్లు తెలుస్తోంది. ఈ సంఘం అమరావతి సమస్యను చర్చించి, పరిస్థితి పరిష్కారానికి తీసుకోవలసిన చర్యలను తెలియజేస్తుంది.

శ్రీ గోపాలన్ తమ ఉపవాస దీక్షను ఆపుచేయవలసిందిగా నచ్చచెప్పవలసిందని న్యూఢిల్లీలోని భారత కమ్యూనిస్టు పార్టీ ముఖ్య కార్యాలయంవారు కేరళ పార్టీని కోరినట్లు తెలుస్తోంది. కమ్యూనిస్టుపార్టీ కార్యదర్శి శ్రీ అజయ్‌ఘోష్ నేడొక ప్రకటన జేస్తూ శ్రీ గోపాలన్ అరెస్టుపై తమ తీవ్ర సంతాపాన్ని వెలిబుచ్చారు. అమరావతి నిర్వాసితుల యెడల తమ విధానాన్ని మార్చుకోవలసిందిగా కేరళప్రభుత్వాన్ని కోరారు.

బొంబాయి కేరళీయ సమితి వారు నేడొక ప్రకటన జేస్తూ, శ్రీ గోపాలన్ తమ నిరశనవ్రతాన్ని విరమించాలని కోరారు.

కేరళ కార్మిక సంఘంవారు జూన్ 16 వ తేదీన కొట్టాయం కలక్టరు కార్యాలయంవద్ద పికెటింగ్ చేయ నిశ్చయించినట్లు తెలుస్తోంది.

అమ్మకము

మెయిన్ రోడ్ ప్రక్కగా జగదల్‌పూరునకు 30 మైళ్ళ దూరములోనున్న టంగ్‌పాల్ నందు బ్రాడ్ గేజి, మీటరుగేజికి ఉపయోగించే సాల్ సైడ్ స్లాబుల స్టాకులు మరియు పేర్చబడియున్న యితర స్లీపర్లు విక్రయింపబడును. వివరములకు:

మేనేజరు, హెచ్. డియర్ & కంపెనీ లిమిటెడ్
జగదల్‌పూరు - (ఎం. పి.)

తెల్లని దంతములు
కమ్మని నోటివాసన

రెమి టూత్ పేస్ట్ వాడడం మొదలుపెట్టండి. దాని విలువైన నురుగు దంతములను బాగుగా శుభ్రపరుచును. దానికి కమ్మని వాసన కలదు. వాడిన తరువాత చాలాసేపు ఈ వాసన నోటి లోపల వుండుతూ వుండును.

రెమి ప్రొడక్ట్స్, ఇండియాలో తయారు

R. P. 934.

రెమి హాస్యనాటకం—ప్రతి శుక్రవారం రేడియో నిలయంలో 41.75 మీటర్ల మీద సా॥ 6-30 నుండి 6-45 గంటలవరకు వినండి.

"...బిన్నీ కాన్సిల్ పింటుగుడ్డ అన్నమాట...అద్భుతంగా ఉంటాందిలే. అందచందాలలో, లావణ్యంలో దీన్ని మించింది లేదంటే నమ్ము...ఒకటి మాట; బట్టలు బాగుండాలీ అంటే, ఇంతకన్న మంచిది లేదనుకో...బిన్నీలో తమాషాదే అది. సొగసుకు సొగసూ ఉంటుంది; మన్నికకి మన్నికా వుంటుంది. ఇంత తక్కువ ధరపెట్టి ఇవి రెండూ ఎలా సాధిస్తారు చెప్మా అనిపిస్తుంది. పెట్టిన డబ్బుకి ఎంత విలువైన నరుకు దొరికింది అనిపిస్తుంది."

"కాన్సిల్ — తెల్ల కాటన్ డ్రిల్లు

మీకు కావలసిన బిన్నీగుడ్డలన్నీ అనుమతిపొంది ఈ లోగోను ప్రదర్శించే బిన్నీ వ్యాపారస్తుల వద్ద కంట్రోలు రేటుకు కొనవచ్చు.

WE STOCK
QUALITY FABRICS
THE BUCKINGHAM & CARNATIC CO. LTD. MADRAS
THE BANGALORE WOOLLEN, COTTON & SILK MILLS CO. LTD. BANGALORE
Subsidiaries of
BINNY & CO. (MADRAS) LTD.

"కాన్‌ఫొరైటెడ్ - క్లూయెట్, పీబాడీ & కంపెనీ, ఇన్‌కార్పొరేటెడ్, (యు.ఎస్.ఎ.) వారి రిజిస్టర్డ్ ట్రేడ్‌మార్కు.

బకింగ్‌హామ్ & కర్నాటిక్ కంపెనీ లిమిటెడ్
బిన్నీ & కంపెనీ (మద్రాసు) లిమిటెడ్ వారి గాం

BWT-BC-C-1209

GOODYEAR

ఎక్కడికైనా వెళ్లేది ఎల్లప్పుడూ నడుస్తుండే టైరు

సూపర్ రోడ్ లగ్

ఈ 4 లక్షణాలు టైరు అధిక మన్నికకు
మైలుకయ్యే ఖర్చు చాల తక్కువనుటకు గ్యారంటీ

1. కోతలు పడనివ్వని ట్రెడ్ కాంపౌండులు
2. బరువులు లాగుటలో మెరుగు
3. నడుస్తున్నప్పుడు దానంతట అది శుభ్రపడును
4. సమానంగా అరుగును



GOODYEAR
ప్రపంచంలోకల్లా పెద్ద టైరు కంపెనీ

JWT6 [illegible]

గంటల పంచాంగం

శ్రీ ప్లవనామ సం॥ నిజజ్యేష్ఠ శు॥ తదియ
1961 సం॥ జూన్ 16 శుక్రవారం
శు॥ తదియ ప. 8-49; పునర్వసు ఉ. 7-1; వర్జ్యం సా. 4-00ల 5-48కు.
శు॥ చవితి జూన్ 17 శనివారం
శ॥ చవితి సా. 6-15; పుష్యమి ప. 9 57; వర్జ్యం రా. 12-35 ల 2-18 కు.

ఆంధ్రపత్రిక

ఒకుటేయని యొకరిం దిని
నరవర యుత్రియము తన మనంబున కను
కూలుడు నని పేయుమనికి
పకాయజుడు పరమధర్మపథముం జెల్లన్.
(సుయోధనతనము)

శ్రీ ప్లవనామ సం॥ నిజజ్యేష్ఠ శు॥ తదియ
శుక్రవారం

కాంగో పరిస్థితి

ఎట్టకేలకు కాంగోలో పరిస్థితులు కొంతవరకు చల్లబడుతున్నట్లే కన్పిస్తున్నది. సమితి కూడా కాంగో ఆర్థికస్తోమతుకు పుష్టి చేకూర్చడానికి 10 మిలియన్ల డాలర్లు సహాయం చెయ్యడానికి అంగీకరించింది. అయితే ఈ సహాయం సమితి తాను గుర్తించిన అధ్యక్షుడు కసవుబు ప్రభుత్వానికే చేస్తున్నది. ఈసహాయాన్ని ఇస్తున్న తీరునుబట్టి చూస్తే, సమితికి కూడా కసవుబుపై పూర్తిగా నమ్మకం ఏర్పడినట్లు కన్పించడం లేదు. ఇప్పుడు ఇచ్చిన ఈ సహాయాన్ని ఆయన సరిగ్గా అనగా దేశం అంతకు వినియోగించక తనకు అనుకూలమైనవిధంగా ఖర్చు పెట్టుకుంటాడేమోనన్న అనుమానం సమితి కార్యదర్శి ఈ నెల 13 న చేసిన ప్రకటనలోనే వుంది. అందుకే ఆయన ఈ సహాయాన్ని కసవుబు ప్రభుత్వంగనుక జాగ్రత్తగా ఖర్చుపెట్టకపోయినట్లయితే, ముందు ముందు సహాయం విషయం అనుమానాస్పదం కాగలదని హెచ్చరించారు.

ఇప్పుడు సమితి ఏధనంలోంచి ఈ సహాయాన్ని ఇస్తున్నదో, దానికి భారత ప్రభుత్వం కూడా 1 లక్షకు పైగా డాలర్లు విరాళం ఇచ్చింది. అందువల్ల ఈ సహాయం కాంగోలో ఏదో ఒక వర్గం రాజకీయభవితవ్యం కోసం కాక, అఖిల కాంగో అభ్యున్నతికి వినియోగం అయ్యేట్లు చూడవలసిన బాధ్యత భారత దేశం మీద కూడా వున్నది. అదీగాక, భారత సైన్యాలుకూడా కాంగోలో వున్నాయి. అందువల్ల కూడా ఈ విషయంలో భారతప్రభుత్వం బాధ్యత గురుతరమైనట్టిదని వేరే చెప్పనవసరం లేదు.

సమితికూడా ఇతర దేశాల మనస్సుల్లో ఈ సహాయం దుర్వినియోగం అవుతున్నట్లు అనుమానాలు కల్గకుండా చూడడానికి ఒక సంఘాన్ని నియమిస్తున్నది. ఈ సంఘంఅజమాయిషీలో ధనం సవ్యంగా ఖర్చుకాగలదనే ఆశించవచ్చు.

పోతే రాజకీయంగా కాంగో పరిస్థితులు అప్పుడే ఇంకా తేటతెల్లం అయినట్లు అనుకొనలాభంలేదు. పోంబేను అరెస్టు చేసి, కోకిల్ హాట్ విల్లీ సమాలోచనలను కసవుబుపక్షీయులు కొంతవరకు జయప్రదం అయ్యేట్లు చేసుకున్నా, ఆ ఏర్పాట్లను కాంగో పార్లమెంటు ఆమోదించేదాకా అవి నికరం అయినట్లు భావించి లాభంలేదు. మరి ఆ పార్లమెంటు సమావేశం కావాలన్నా, సమావేశమై జయప్రదం కావాలన్నా స్టాన్ విల్లీ గిజెంగా ప్రభుత్వం కూడా అందులో పాల్గొనాలి. ఆ ప్రభుత్వం పాల్గొనని పక్షంలో కాంగో రెండు దేశాలుగా, రెండు ప్రభుత్వాలుగా విల్చిపోతుంది.

స్టాన్ విల్లీ గిజెంగా ప్రభుత్వంకూడా దినంచీ ఈ పార్లమెంటు సమావేశాన్ని కోరుతున్నది. ఇందులో వారికి 40, 50 మందిదాకా సభ్యులు అండగా వున్నట్లు అభిజ్ఞులు పేర్కొంటున్నారు. అయితే మిగిలినవారిలో అంతాకూడ కసవుబు పక్షాన్ని బలపరుస్తారని లేదు. కసవుబు ప్రభుత్వంలోనే ఇద్దరు, ఉపప్రధాని జాలికాంగో, ఆంతరంగిక మంత్రి ఆదుల్లాలు గిజెంగాను బలపరిచేవాళ్లని కూడా తెలుస్తున్నది. ఇప్పుడు కాంగోలో (లియోపాల్డ్ విల్లీ) ఇలియో బలం తగ్గి, జాలికాంగో బలం అధికం అవుతున్నట్లుకూడా పరిశీలకులు పేర్కొంటున్నారు. అందువల్లనే, ఆదిలో కాంగోపార్లమెంటు సమితి అధీనంలో వున్న కామినాలో సమావేశం కావాలని కోరిన గిజెంగాపక్షీయులు ఇప్పుడు లియోపాల్డ్ విల్లీలో ఆ సమావేశానికి ఆమోదిస్తున్నారు. అయితే అందుకుకూడా వారు కొన్ని షరతులు పెడుతున్నారు. (1) లియోపాల్డ్ విల్లీ నుండి కాంగో (ఖుబూటూ) సైన్యాలను ఉపసంహరించాలి. (2) పార్లమెంటు సభ్యులకు సమితి సైన్యం రక్షణ వుండాలి. వారు ఇట్లా కోరడంలో అన్యాయం ఏమీ లేదు. లుముంబా ఉదంతం తర్వాత, ఖుబూటూ అరాచకం తర్వాత, కోకిల్ హాట్ విల్లీ సంఘటనల తర్వాత ఒక్క గిజెంగాయే కాదు ఎవ్వరైనా, ఇటువంటి షరతులే పెడతారు. ఈ షరతులకు కాంగో (లియోపాల్డ్ విల్లీ) ప్రభుత్వము, సమితి ఆమోదిస్తే, కాంగో పార్లమెంటు సమావేశం అవుతుంది. లేదో, కాదు. ఇందులో ఏది ఎట్లా జరిగినా, ఇంతవరకు కసవుబు కాంగో ఫెడరేషన్‌ను గురించి చేయించిన ఏర్పాట్లలో మరి కొన్ని తీవ్రమైన మార్పులు జరిగితేనేగాని, కాంగో భవితవ్యం విశదంకాదు. కాంగో స్వాతంత్ర్యం ముందు కూడా కసవుబు, పోంబేలు పెద్దనాటకం ఆడారు; ఆతర్వాతకూడా నాటకం ఆడుతున్నారు. ఇప్పుడు ఆడుతున్నది నాటకం కాదని, కాంగోలో ఐకమత్యాన్ని సాధించడం కోసమే ఈ కృషి జరుగుతున్నదనీ నిష్కర్షగా తేలితేనేగాని, అక్కడ ఏమి జరిగే లాభం లేదు. అందుకే పార్లమెంటు సమావేశం సమితి రక్షణలో జరగవలసిన పరిస్థితి ఏర్పడుతున్నది.

పోలీస్ లాకప్‌నుంచి పలాయనం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, జూన్ 14: లాలాగూడా పోలీస్ లాకప్‌నుంచి ఆల్వాలయ్యపయ్య అనేవ్యక్తి నిన్న సాయంత్రం పారిపోయాడు. ఇతను ఆనేక దొంగతనం నేరాల సందర్భంలో జూన్ 5 న అరెస్టయాడు. మేజస్ట్రేటు ఆదేశం పై నిర్బంధంలోవుంచారు. దర్యాప్తు జరిగాక బాలా ఆస్తి తిరిగి లభించింది. నిన్న ఇతను కక్కుసుకు వెళ్ళాలని చెప్పగా కాపలాదారు వెంటతీసుకెళ్లి తీసుకొచ్చాడు. రాగానే చేతులకు తగిలించివున్న బేడీలు వూడదీశాడు. అవి వూడిన క్షణంలో మెరుపులా మాయమయాడు మైసయ్య. అతన్ని అరెస్టు చేసేందుకు తగుచర్యలు తీసుకుంటున్నారు.

భూకంపం

కోర్టాట్, జూన్ 14: నేటి ఉదయం 6-15 కు కోర్టాట్‌లో కొద్దిసేపు భూమి కంపించింది. ఎలాటి నష్టము జరుగలేదు.

తటస్థ దేశాధిపుల సమావేశం

శ్రీ నెహ్రూ పాల్గొనే అవకాశం

న్యూఢిల్లీ, జూన్ 14: భారతప్రధాని వచ్చే సెప్టెంబరు నెల ప్రారంభంలో యుగోస్లావియాలో జరగనున్న వివిధ తటస్థ దేశాధిపతుల సమావేశంలో పాల్గొనవచ్చని నేడిక్కడ తెలియవచ్చింది.

ప్రస్తుతం ప్రధాని కులూ లోయలో విశ్రాంతి తీసుకుంటున్నారు. కాబట్టి వారు ఢిల్లీ తిరిగివచ్చేంతవరకు ఎట్టి అధికార ప్రకటన చేయవలసిన అవసరం లేదు. కాని ఈ సమావేశాన్ని ఏర్పాటుచేసిన మొదటి ముగ్గురు అధ్యక్షులు టిటో, నాసర్, సుకర్నోలతో ప్రధాని ఉత్తర ప్రత్యుత్తరాలు జరిపి ఉన్నారు.

సమావేశంయొక్క ప్రాథమిక సమితి వెలువర్చిన అంతిమ ప్రకటనలో, ఈ సమావేశానికి ఆహ్వానాలు పంపే విషయంలో గమనించాల్సిన ముఖ్యాంశాలపట ఒప్పందం కుదిరిందని వెల్లడయ్యింది. మరికొన్ని చర్చలు జరిగాక, అధికార పూర్వకంగా ఆహ్వానాలు పంపుతారు.

చేసుకుంటున్న వారికే బంజరుపట్టాలు

ఆంధ్రప్రదేశ్ కమ్యూనిస్టు పార్టీ మహాసభ తీర్మానం

రాజమండ్రి, జూన్ 13: 9 వ కమ్యూనిస్టు మహాసభ 10 వ తేదీన జరిగిన సమావేశానికి శ్రీ వి. సదాశివం అధ్యక్షత వహించారు. బంజరుభూములు ప్రస్తుతం చేసుకుంటూ వున్నవారికి పట్టాలిప్పించాలనీ, కృష్ణాబ్యారేజి భూములు కేటాయకూడదనీ, ఈ విషయంలో అన్ని పక్షాల శాసనసభ్యుల సహకారం అరించాలనీ, శ్రీ పుచ్చలపల్లి సుందరయ్య తీర్మానం ప్రతిపాదించారు. శ్రీ గుంటూరి శేషయ్య బలపర్చారు. శ్రీయుతులు మాకినేని బసవపున్నయ్య, గంజి నాగేశ్వరరావు, బొబ్బిలి రామలింగాచారి, కోండ్రు సుబ్బారావు, దాసరి నాగభూషణం, కురటాల సత్యనారాయణ, బి. శంకరయ్య, వెల్లంకి విశ్వేశ్వరరావు, వంకటప్పయ్య, రజాబెల్లి, కాళహస్తి వెంకటప్పయ్య చర్చలో పాల్గొన్నారు.

ఆగస్టు 1 తేదీ బంజరుభూముల దినోత్సవం జరుపనిర్ణయించారు. (స్వ. వి.)

మంత్రుల పర్యటన

హైదరాబాద్, జూన్ 14: ముఖ్యమంత్రి శ్రీ కేశవదేవ్ జిల్లాలోని పెదపల్లి వెళ్ళారు. కసింపూర్ కూడ సందర్శించి నాటిరాత్రికి హైదరాబాద్ తిరిగి చేరుకుంటారు.

* * *

ఉపముఖ్యమంత్రి శ్రీ కె. వి. రంగారెడ్డి జూన్ 16 వ తేదీన సంగారెడ్డికి బయలుదేరుతారు. నిజామాబాద్ కూడ సందర్శించి జూన్ 17 వ తేదీ అర్ధరాత్రికి హైదరాబాద్ తిరిగి వస్తారు.

లియోపాల్డ్ విల్లీలో కాంగో పార్లమెంటు సమావేశం

పార్లమెంటుకు గిజెంగావర్గం సమ్మతి: సమితి సైన్యం రక్షణకు అభ్యర్థన

లియోపాల్డ్‌విల్లీ, జూన్ 14: కాంగో పార్లమెంటు సమావేశం లియోపాల్డ్‌విల్లీలో జరిగినట్లయితే పాల్గొనడానికి లుముంబా అభిమాను లైన తూరు కాంగో పక్షపాత్వి ప్రతినిధులు సమ్మతించినట్లు నేడిక్కడ ఒక అభిజ్ఞవర్గం ద్వారా తెలియవచ్చింది.

స్టాన్లీవిల్లీ రాజధానిగా కల అంటాయనీ గిజెంగా ప్రభుత్వ ప్రతినిధివర్గం వారు లియోపాల్డ్ విల్లీ నుంచి కాంగోలోని సైనికులనందరినీ పంపివేయాలని, పార్లమెంటు సభ్యుల రక్షణకు 10 వేలమంది సమితి సైనికులను నియోగించాలని కోరినట్లు కూడా తెలియవచ్చింది.

ఇక్కడి సమితి ప్రధాన కార్యాలయంలో గిజెంగా ప్రతినిధులకు కాంగో కేంద్రప్రభుత్వ ప్రతినిధులకు మధ్య సంప్రతింపులు కొనసాగినవి.

ఇంతవరకు కామినాలో పార్లమెంటు సమావేశం జరగదగునని శ్రీ గిజెంగా పట్టుబట్టి ఉన్నారు.

కాంగో కేంద్రప్రభుత్వం తరఫున ఈ చర్చలలో పాల్గొంటున్న ఉపప్రధాని శ్రీ జాన్ బాలీ కాంగో ప్రాబల్యం ప్రధాని ఇలియో పలుకుబడిని మించిపోతున్నదని పరిశీలకులు అంటున్నారు.

భారత్ నిరసన

న్యూఢిల్లీ, జూన్ 14: లియోపాల్డ్ విల్లీలోని భారత రాయబారి కార్యాలయోద్యోగి శ్రీ వెంకటరమణన్‌ను కాంగో ప్రభుత్వంవారు అరెస్టు చేసినందుకు అక్కడి భారత రాయబారి కార్యాలయం నిరసన తెల్పింది. భారత్ లైన్స్-కాన్సెల్ జోక్యంపై ఆయనను తదనంతరం విడుదల చేశారు.

ఒకరిని అరెస్టు చెయ్యబోయి మరొకరిని (వెంకటరమణన్) అరెస్టు చేశారని అనుకొంటున్నారు.

కాంగో పార్లమెంటు సమావేశానికి కృషి

అక్రా, జూన్ 15: కాంగో పార్లమెంటును త్వరగా తిరిగి సమావేశపరచడం గురించి చర్చించేందుకై ఒక సమావేశాన్ని జరిపించాలని ఘనా అధినేత డాక్టర్ క్వామే న్క్రుమా సూచించగా అట్టి సమావేశాలవల్ల లాభమేమీ లేదని భారత ప్రధాని నెహ్రూ సమాధానమిచ్చినట్లుగా ఢిల్లీ పత్రికలు ప్రభుత్వం నిన్న విశదం చేసింది.

న్క్రుమా, నెహ్రూల మధ్య ఉత్తర ప్రత్యుత్తరాలు జరిగినవని, కాంగో పార్లమెంటు సమావేశం త్వరగా జరగడానికి మార్గాలన్వేషించే నిమిత్తం ఒక సభ జరుపదగునని డాక్టరు న్క్రుమా సూచించి ఉన్నారని, అందుమీదట నెహ్రూ యిచ్చిన సమాధానంలో ఘనా ఘన నాయకుడు ఏకీభవించారని ఘనా ప్రభుత్వ ప్రకటనలో కలదు.

నెహ్రూ సమాధానాలిచ్చి: కాంగోకు మీరూ, మేమూ పంపిన ప్రతినిధుల నిజాయితీలకు సంతోషం ఎదురు చూద్దాము. ఆ నిమ్మట భద్రతామండలి తీర్మానాలు సత్వరం అమలుకు తీసుకోదగు చర్యలను ఆలోచించేందుకై సమావేశ మవుదాము.

త్వరలో పోంబే విడుదల

లియోపోల్డ్‌విల్లీ (కటాంగా), జూన్ 14: కటాంగా అధ్యక్షుడు మోసే పోంబేను ఈ మాసాంతంలోగా లియోపాల్డ్ విల్లీ ప్రభుత్వం విడుదల చెయ్యగలదని మంత్రివర్గానికి సన్నిహితులైన వారిద్వారా తెలియవచ్చింది.

గతవారంలో మిలాన్‌లో కటాంగా, లియోపాల్డ్ విల్లీ ప్రభుత్వ ప్రతినిధుల మధ్య ఆర్థిక సమస్యలపై చర్చ జరిగినప్పుడు పోంబే విడుదల గురించి తాత్కాలికంగా సమాధానంకుదిరినదట.

అక్రమ సంబంధపు హత్యానేరం

సెషన్సుకోర్టులో విచారణ ప్రారంభం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, జూన్ 13: బాలప్ప అనే వ్యక్తి హత్యకేసు విచారణ హైదరాబాదు అదనపు సెషన్స్ జడ్జి కోర్టులో నిన్న ప్రారంభ మయింది. ఇందులో తొండూరు తాలూకాలోని ఏకమాయి గ్రామ కౌపురస్తుడు మూరియప్ప ముద్దాయి.

ప్రాసిక్యూషన్ ప్రకారం బాలప్ప, మూరియప్పభార్య ఎల్లితో అక్రమ సంబంధం కలిగివున్నాడు. 1961 మార్చి 16, 17 తేదీలమధ్య రాత్రి గ్రామ శివార్లలో బాలప్పతో ఎల్లికూడా వుండటం మూరియప్ప చూశాడు. ప్రియుడి వద్ద బోయే డబ్బును ఆ సమయంలో పుచ్చుకోవడానికి యిష్టంలేక ఎల్లిగోలచేసింది. మూరియప్ప దగ్గరకురాగానే బాలప్ప కాళ్ళకు బుద్ధిచెప్పాడు. మూరియప్ప అతనివెంట పరుగెత్తి, ఎలాగయితే రాళ్ళు పట్టుకుని చేతిలోనున్న గొడ్డలి తిరగేసి కొట్టాడు. బాలప్ప స్పృహతప్పి పడిపోయాడు. ఆస్పత్రిలో మరణించాడు. సర్కిల్ ఇన్‌స్పెక్టర్ శ్రీ మహమూద్ షరీఫ్, సబ్ ఇన్‌స్పెక్టర్ శ్రీ శంకరరావు దర్యాప్తుచేశారు.

ప్రాసిక్యూషన్ తరఫున అయిదుగురు సాక్షులను విచారించారు.

పోలండ్ ఏజెంటుగా మారిన అమెరికా ఉద్యోగి అరెస్టు

ఒకయువతి వలలోచిక్కి దేశద్రోహం చేశాడని శ్రీ ఫుల్ బ్రైట్ వెల్లడి

వాషింగ్టన్, జూన్ 13: పోలండ్ తరఫున ఏజంటుగా పనిచేసిన నేరానికి విచారించబడుతున్న వార్సాలోని అమెరికా రాయబార కార్యాలయోద్యోగి ఇర్విన్ ఛాంబర్సు స్కార్‌బెక్ ఒక పోలిష్ యువతి ప్రభావానికి లోనై ఆపని చేసినట్లు సెనేట్ విదేశ సంబంధాల సంఘం అధ్యక్షుడు విలియం ఫుల్ బ్రైట్ చెప్పారు.

ఈ ఉద్యోగి ఇర్విన్ ఛాంబర్స్‌ను ఒక పోలిష్‌పడుచు వలలో వేసుకుని ఆ తరువాత మోసగించిందని తెలిపారు. స్కార్‌బెక్‌ను నిన్న ఉదయం ఇక్కడ అరెస్టుచేశారు. ఈయన 1958 నుంచి వార్సాలో ద్వితీయ కార్యదర్శిగా పనిచేస్తున్నారు. 1948 లో ఈయన సేవలకు, విశ్వాసానికి, పనిపట్ల శ్రద్ధకు, ప్రశంసా సూచకంగా విదేశాంగ శాఖ ఒక పతకం బహూకరించింది.

సమాచారాన్ని ఒక పోలిష్ ప్రభుత్వ ఏజంటుకు అందజేశాడన్న ఆరోపణ కారయనపై చేయబడినది. నేరం రుజువయితే 10 వేల డాలర్ల జుల్మానా లేక 10 ఏండ్ల శిక్ష, లేదా రెండూ పడవచ్చు. వార్సాలోని అమెరికా రాయబార కార్యాలయ భద్రతా విభాగం అందించిన సమాచారం ఆధారంగా దర్యాప్తు జరిగిందని ఫెడరల్ బ్యూరో డైరెక్టర్ ఎడార్ హూవర్ తెలియజేశారు.

ఆక్రమిత కాశ్మీర్ అధ్యక్షపదవి

అబ్బాస్ ఖుర్షీద్‌ల కుమ్ములాట

ఆయూబ్ ఖాన్ రాజీయత్నం

కరాచీ, జూన్ 14: పాకిస్తాన్ ఆక్రమణలోని కాశ్మీర్ అధ్యక్ష పదవికి ఎన్నికలు సమీపిస్తున్న కొలదీ నాయకులలో కుమ్ములాట ఎక్కువవుతున్న సూచనలు కనిపిస్తున్నాయి.

ప్రస్తుత అధ్యక్షుడు ఖుర్షీద్, ఆయన ప్రధాన ప్రత్యర్థి అయిన చౌదరీ గులాం అబ్బాస్ ఆమీతుమీ తేల్చుకోవాలని పాకిస్తాన్ అధ్యక్షుడు ఆయూబ్ ఖాన్ వీరిద్దరి విభేదాలను సర్దుబాటుచేసి, ఏదో ఒకవిధంగా సామరస్యం ఏర్పర్చటానికి ప్రయత్నిస్తున్నట్లుకూడా తెలుస్తోంది. ఆయూబ్ ఖాన్ ఇప్పుడు ముర్రీలోని వేసవి బిడిలో విశ్రాంతి తీసుకొంటున్నారు. శ్రీ అబ్బాస్ గతవారంలోనూ శ్రీ ఖుర్షీద్ మొన్న సోమవారంనాడూ అక్కడికివెళ్ళి ఆయనతో మంతనాలు జరిపారు. ఖుర్షీద్ వెళ్ళింది కాశ్మీర్ సమస్య విషయంలో 'తాజాపరిస్థితి'ని గురించి చర్చించటానికని అప్పట్లో వెల్లడించబడింది.

కాశ్మీరి ముస్లిం మహాసభలో శ్రీ ఖుర్షీద్‌కు ప్రత్యర్థి వర్గాలు రెండు వున్నాయి. ఒకదానికి శ్రీ అబ్బాస్, మరోదానికి సర్దార్ మహమ్మద్ ఇబ్రహీం నాయకులు. కాబట్టి శ్రీ ఖుర్షీద్ ఆ యిద్దరి పోటీని ఎదుర్కొనవలసి వుంది.

విజయవాడ నీటి సరఫరా పథకం

పత్రికావార్త ఖండన

హైదరాబాదు, జూన్ 14: విజయవాడ నీటి సరఫరా పథకం గురించిన ఒక పత్రికావార్తను ఖండిస్తూ ప్రభుత్వం ప్రకటించింది.

ప్రస్తుతం నీటి సరఫరా బాలకపోవడానికి కారణం కృష్ణలంకలలోని గోట్టపు బావుల వినియోగంలో లోపాలుండటం, సంపీడీవిధానం సరిగాలేకపోవటం, కారణమని ప్రజారోగ్యశాఖ సూపరింటెండింగు ఇంజనీరు ఒకరు విజయవాడలో గత నెల 23 వ అన్నట్లు ఒక ఆంగ్ల దినపత్రిక మే 26 తేదీన ప్రకటించింది.

ఈవార్తకు ఆధారంలేదని, అసలు ఏ విషయమూకూడా ఆ ఇంజనీరు ఆ పత్రికా విలేకరితో చర్చించలేదని ప్రభుత్వ ప్రకటన తెలుపుతోంది.

బీహార్ కాంగ్రెస్‌వర్గాలమధ్య రాజీసంప్రదింపులు విఫలం

ఎన్నికల ఉపసంఘంవల్ల చీలికలు మరీ పెరుగుతాయని అధిష్ఠానవర్గం హెచ్చరిక

పాట్నా, జూన్ 14: ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ అన్సారీ నేడు ముఖ్యమంత్రి శ్రీ వినోదానందఝా తోను, మంత్రివర్గ వ్యతిరేక నాయకులైన కె. బి. సాహే, యం. పి. సిన్హాలతోను తిరిగిజరిపిన రాజీచర్చలు విఫలమయాయి.

ఇది ఇలావుండగా ప్రదేశ్ కాంగ్రెస్ సభ్యులు 6 గురు ప్రధాని శ్రీ నెహ్రూకు ఒక తంతి పంపుతూ తమకు న్యాయం చేకూర్చాలని కోరారు. ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షునికి శ్రీ నెహ్రూ వ్రాసిన లేఖలోని విషయాలను ఢిల్లీ నుంచి పత్రికలకు అందజేసినట్లు తమకు అందోళనగా వుందని పేర్కొన్నారు.

ప్రదేశ్ కాంగ్రెసు సంఘం ముగ్గురు సభ్యులతో నెలకొల్పదలచిన ఎన్నికల ఉపసంఘం వల్ల ప్రయోజనం ఏమీ వుండకపోగా, చీలికలు ఇంకా ఎక్కువ కాగలవని కాంగ్రెసు అధిష్ఠానవర్గం బీహారు ప్రదేశ్ కాంగ్రెసుకు గట్టిగా తెలిపినట్లు వార్త అందింది. అభ్యర్థుల నిర్ణయం, నిధులసేకరణ, వినియోగం వీటితో ఆ సంఘానికి ఏమీ సంబంధం వుండదనికూడా సూచించినట్లు తెలిసింది.

బెర్లిన్ చలనచిత్ర మహోత్సవం

అంతర్జాతీయ జూరీలో శ్రీ సత్యజిత్‌రాయ్ సానం

బెర్లిన్, జూన్ 13: బెర్లిన్ చలనచిత్ర మహోత్సవం జూన్ 23 నుంచి జూలై 5 వరకు జరగనున్నది. ఎనిమిదేళ్ల ప్రతినిధులతో ఏర్పాటుచేసిన అంతర్జాతీయ జ్యూరీలో సుప్రసిద్ధ భారతీ చలనచిత్ర నిర్మాత, శ్రీ సత్యజిత్ రాయ్ కూడా వున్నారని పుత్సవ అధికారులు నేడు వెల్లడిచేశారు. ఈ జ్యూరీలో మొత్తం తొమ్మిదిమంది ప్రముఖులున్నారు.

రాజభవన్ వార్తలు

హైదరాబాద్, జూన్ 12: నేటి ఉదయం గవర్నరు శ్రీ ఓమ్‌ప్రకాష్ సాహూ రాష్ట్రవ్యవహారాలమంత్రి శ్రీ ఎమ్. నరసింగరావు గారిని కలుసుకున్నారు.

హాయంత్రం సుప్రీమ్‌కోర్టు రిటైర్డు జడ్జీ శ్రీ బి. జగన్నాథదాసును కలుసుకున్నారు.

లేఖలు

స్కూలుఫైనల్ కొత్త తెలుగు పాఠ్యగ్రంథం

ఆర్యా! ఈయేడు ఎస్.ఎస్.ఎల్.సి. తెలుగు పాఠ్యగ్రంథం క్రొత్తపద్ధతిలో ప్రచురించ బడింది. కవిజీవితి కావ్య విశేషాలు అయా పాఠ్య భాగాలకు ముందివ్వబడలేదు. ఆ బాధ్యతి ఉపాధ్యాయులకివ్వబడినట్లు సూచన కూడ ఇవ్వబడింది. ఈ పద్ధతి ఎందుకు అనుసరించారో అర్థం కావటంలేదు. పండితులకు కృషికిది పరీక్షయా? పరీక్షాదృష్ట్యా ఆ విషయ ప్రాముఖ్య మెంతో విద్యార్థులకు తెలియజేసే ఉద్దేశమా? లేక ప్రభుత్వం కూడ భిన్నాభిప్రాయంగా అచ్చు నోట్సులు విలువను గుర్తించిందని తెల్పే ఉద్దేశమా? కాక పాఠ్య నిర్ణాయక సంఘం వారు తమకు అవధిలేక పాఠాలు మాత్రం ప్రచురించి మాపని మీరు చేసుకోమన్నారా? ఉపాధ్యాయులను చెప్పమంటే చెప్పగలరు. అంతేగాక మామూలుగా ఇచ్చే ఆ విశేషాలకంటే అధికంగా చెప్పడం అవసరం. అవిధంగా చెబుతారు కూడ. కాని యీ విధంగా నోట్సుఇవ్వకుండా ఉపాధ్యాయులే చెప్పకోరినటంలో కొన్ని అవకతవకలు-అనర్థాలూ కలుగుతాయి. ముఖ్యంగా 90% స్కూళ్ళలో రెఫరెన్సు పుస్తకాలు దొరకవు. పైగా పుస్తకాల్లో సూచింపబడని విషయాలు వివరిస్తూ చెప్పకుపోవాలంటే వాటికి అంతెంకూడ ఉండదు. వారి వారి అభిమానాన్నిబట్టి ఒక్కొక్క ఉపాధ్యాయుడు ఒక్కొక్క కవిని గురించి హెచ్చుతక్కువలుగా చెప్పకుపోవచ్చు. దానికి పరిమితిలేదు. అందులో విద్యార్థులు గుర్తుంచుకోవలసిన వేవో (పరీక్షకు), సాహిత్యాభిరుచికి ఉపాధ్యాయుడువిద్యార్థినాయత్తిపరుస్తూ చెప్పే విషయాలేవో! విద్యార్థులు గ్రహించవలేరు. పైగా ఎప్పుడూలేని యీ క్రొత్త పద్ధతిలో ప్రశ్నలుగూడా ఎంతో గంభీరంగా ఉంటాయోనన్నే భయం కలగుతుంది వారికి.

ఎప్పటివలె కవిజీవితాలు ప్రచురించడంవల్ల విద్యార్థి పాఠాన్ని ఉపక్రమించేముందు హెచ్చరించినట్లుగా పైన అగుపించే-ముఖ్యమైన-కవికిసంబంధించిన, కావ్యానికి సంబంధించిన విషయాలు చదివితీరుతాడు. అది పాఠ్యపుస్తకానికి ఉండవలసిన లక్షణాల్లో ఒక్కటి.

చూస్తూఉండే తెలుగు పాఠ్యగ్రంథాల విషయంలోనే ఇంతి ఉదాసీనత గోచరిస్తుంది. ఇంగ్లీషు వాఙ్మయగ్రంథానికి వలసిన అభ్యాసాలూ, వ్యాకరణ విశేషాదులు ఇస్తున్నారు. కాని యింతవరకు తెలుగుకు ఆ భాగ్యంలేదు.

ఈ ప్రభుత్వ పాఠ్యగ్రంథాలు కేవలం ఆయా గ్రంథాలలోని గద్యపద్యాలు సేకరించి ఇవి ఈ సంవత్సరం ఈ పరీక్షకు చదవండి అనేటట్టుగా ఉంటే ప్రయోజనంలేదు. విద్యార్థుల స్థాయికి తగిన పరిమిత కృషిలో అభిలషించదగిన భాషాజ్ఞానము కలిగించే విధానంతో తగిన అభ్యాసాలుతో పాఠ్య పుస్తకాలు ప్రచురింపబడితే బాగుండునని పలువురు విద్యావేత్తలు అభిలషిస్తున్నారు. అట్టి తరి ఉన్న లక్షణంకూడ పోయి ఈ విధంగా ఈ సంవత్సరం స్కూల్ ఫైనల్ తెలుగు పాఠ్యపుస్తకం రావడం చాల ఆశ్చర్యంగా ఉంది.

కాబట్టి ఈ క్రొత్త పద్ధతి వలన రాష్ట్రమంతటా ఒకేవిధంగా కవులను, కావ్యాలను, కావ్యాలను గురించి-కొన్ని సామాన్య విషయాలను చెప్పడంలో లోటుజరుగుతుంది. అటువంటప్పుడు విద్యార్థికి, తాను కొన్న అచ్చునోట్సే-పరమ ప్రమాణమూ, ఏకైక శరణ్యమూ అవుతుంది. కనుక ప్రభుత్వము వారు మాతృభాషకు గూడ ఇంగ్లీషువలె అభ్యాసాదులు ప్రకటించవలసిన అవసరం లేదనే అభిప్రాయముంటే మార్చుకుని, అవర్ధకరమైన ఈ క్రొత్త మార్పులు చేయకుండుటమంచిది. వారొక అమాయకులైన ఆంధ్రవిద్యార్థినీ, సాహితీ గంధములేని పరీక్షార్థినీ దృష్టియందు పెట్టుకొని-అనుభ్రతియుద వచ్చే సాంప్రదాయాన్ని పోనాడకుండా అవసరమైన అభ్యాసాలతో ఒక సప్లిమెంట్ ప్రచురించి పాఠ్యగ్రంథం తోపాటు యివ్వడం అవసరమని భావిస్తున్నాను. వచ్చేసంవత్సరమైనా పాఠ్యగ్రంథంలోనే తగు అభ్యాసములు కూడ చేర్చి ప్రచురించగలరని ఆశిస్తున్నాను.

(కర్నూలు) ఎల్. భాస్కర్,
(తెలుగుపండితుడు).

* * *

కాకినాడలో రోడ్డుస్థితి

అయ్యా, కాకినాడ పట్టణములో, కాకినాడ-జగన్నాథపురంల మధ్యగల ఉప్పుటేరుపై మూడు సంవత్సరముల నుండి వంతెన కట్టుచున్నారు. అది ఇంకను పూర్తికాలేదు. రాగల 1 లేక 2 సంవత్సరములలో పూర్తి కాగలదని తెలియుచున్నది.

ప్రస్తుతావసరముల నిమిత్తము ఒక వంతెన కట్టియున్నారు. ఆ వంతెన ఏసువారివీధికి ఎగువుగా నున్నది. అది ప్రధాన మార్గమగుటచేత రాకపోకల రద్దీ విస్తారముగా నున్నది. దీని పై తారు రోడ్డువేసి దాదాపు 8 సంవత్సరములైనది. ఇప్పుడు దానిపై తారు ఆక్కడక్కడ కనబడుచున్నది.

పురపాలక సంఘమువారు కేవలము వర్షవ్యయములతో కలహించుకొనుటయే కాని, గత రెండు సంవత్సరములుగా యీ రోడ్డుగురించి తగు శ్రద్ధ తీసుకొనుచుండుటలేదు. రోడ్డు కిరువైపుల ఒక అడుగుఎత్తున మట్టి పోయున్నది. దానిని తోలగించుటలేదు. విస్తారమగు రాకపోకలవలన ఆ దుమ్ము ఎగిరి అనారోగ్యము కలిగించుచున్నది. రోడ్డు నడుచుటకుకూడ యోగ్యముగా లేదు. అప్పుడప్పుడు సుమారు ఒక అడుగు లోతైన గోతులుకూడ కలవు. ఈ రోడ్డుకు తిరిగి సిమ్మెంటురోడ్డు చేసినచో విస్తారమగు రాకపోకల రద్దీకి తట్టుకొని నిలబడగలదు. జగన్నాథపురము, మెయిన్‌రోడ్డుకూడ దాదాపు ఇంతకన్న అధ్వాన్న పరిస్థితులలో నున్నది. దానినికూడ వంతెన కట్టులోగా భాగము చేయించవలెను. పురపాలక సంఘసభ్యులు, అధికారులు కీచులాటలు, ముఠా రాజకీయములు మాని పట్టణ పురోభివృద్ధికి కృషి చేయగలరని, శీఘ్రముగా గోడ్లు వేయించగలరని ఆశించుచున్నాను.

(కాకినాడ) డి. రాజారావు
మోహనరావు.

* * *

తూపిలి చెఱువు దుస్థితి

ఆర్యా, నెల్లూరుజిల్లా గూడూరు తాలూకాలో తూపిలి చెరువు వున్నది. తూపిలి చెరువు ఆయకట్టుక్రింద పదహారు గ్రామాలు వున్నవి. ఒకప్పుడు బంగారంపండే యీ పదహారు గ్రామాలలో యిప్పుడు క్షామం తాండవం చేస్తున్నది. తూపిలి అనేగ్రామం పేరుతో పిలవబడేది తూపిలి చెఱువు. కానీ యిప్పుడు తూపిలిగ్రామం నిరానుష్యమైనది. తూపిలిగ్రామస్థులు గ్రామాన్నే వదలిపెట్టి, పొట్టచేతిబట్టుకొని వలస వెళ

సీటో, సెంటో సైనిక కూటాలలో దింపాలని పాకిస్తాన్ కొత్త ఎత్తు

ఆజాద్ కాశ్మీర్ కుత్సితాలలోనే సర్వస్వతంత్ర రాజ్యప్రతిపత్తి

రావల్పిండి, జూన్ 15: సీటో, సెంటో, సైనిక కూటాలలోని తన మిత్రరాజ్యాలపై తీవ్రమైన ఒత్తిడి తెచ్చి, కాశ్మీర్ తగాదాలో తనకు అండగా నిలచేట్లు చేసేందుకు పాకిస్తాన్ ఒక సరికొత్త విధానాన్ని రూపొందించిందని అభిజ్ఞులైన రాజకీయవర్గాల ద్వారా తెలిసింది.

భారతపాకిస్తాన్‌లు తగాదా పడుతున్న ఈ కాశ్మీర్ వ్యవహారంలో సీటో, సెంటో రాజ్యాలు సైన్యాలుదింపి ప్రత్యక్షంగా కల్పించుకోగల పరిస్థితి సృష్టించి అప్పుడు వాటి సహాయం అర్థించాలని పాకిస్తాన్ ఎత్తుగడ.

సీటో, సెంటో రాజ్యాల సమావేశాలు జరిగినప్పుడల్లా కాశ్మీర్ సమస్యను చర్చనీయాంశాలలో చేర్చాలని పాకిస్తాన్ ఎంతో తంటాలు పడుతూనే ఉంది. ఈ రెండు కూటములు తమమాట చెవిని పట్టించుకోడం లేదని శాంతి భగ్నమయ్యే ప్రమాదం ఏమీ లేదంటూ కాశ్మీర్‌ను చర్చనీయాంశాలలో చేర్చడానికి నిరాకరిస్తున్నాయని పాకిస్తాన్ ప్రతినిధులు గోలపెడుతూనే వున్నారు."

ఇప్పుడు పాకిస్తాన్ రూపొందించిన కొత్త విధానం ప్రకారం అక్కడ త్వరలో జరుగనున్న ఎన్నికలు పూర్తి కాగానే, ఆజాద్ కాశ్మీరును సర్వస్వతంత్ర రాజ్యంగా పాకిస్తాన్ గుర్తిస్తుందట. అటు తరువాత యుద్ధవిరమణ రేఖనిని కాపాడవలసిన బాధ్యతే తనకేమీ లేదని పాకిస్తాన్ ప్రకటిస్తుందట. ఆ వెంటనే ఆజాద్ కాశ్మీర్ అధ్యక్షుడు యువ విరమణ అవంతరం సైన్యాల ఉపసంహారం, జనవాక్య నిర్వహణాధికారి నియామకం ఏమీ జరుగలేదు గాబట్టి, ఐక్యరాజ్య సమితితో అది వరకటి ఒప్పందాలను పాటించేదీలేదని ప్రకటిస్తారట. యుద్ధ విరమణ రేఖనిని ఉల్లంఘిస్తానని ఆయన బెదిరించడం కూడా సంభవమని అభిజ్ఞులు అభిప్రాయపడుతున్నారు.

అన్నదమ్ముల తగవులే మావి

అల్లూరి హామీ

ప్రత్యర్థులకు ఆశాభంగమైందని శ్రీ ఎ. సి. వ్యాఖ్య

నెల్లూరు, జూన్ 15: "ఆంధ్ర కాంగ్రెసులో ఏర్పడిన తగాదాలు అన్నదమ్ముల మధ్య ఏర్పడే తగాదాలంటివి. సకాలంలో పర్దుకొంటుము. ఒరిస్సా ఎన్నికలలో కాంగ్రెసు, స్వాతంత్ర్యం వచ్చినతరువాత ఎన్నడూ రానంత ఘనవిజయం సాధించింది. అదే విధంగా వచ్చే ఎన్నికలలో ఆంధ్రలో కూడా కాంగ్రెసు గొప్ప మెజారిటీ సాధిస్తుంది" అని శ్రీ అల్లూరి సత్యనారాయణరాజు నిన్న సాయంకాలం కాంగ్రెసు కార్యకర్తల సభకు అధ్యక్షతవహిస్తూ చెప్పారు.

ఈ సభ నెల్లూరుజిల్లా సహకార బ్యాంకు భవనం పైఅంతస్తులో జరిగింది. శ్రీయుతులు సంజీవరెడ్డి, కాసు బ్రహ్మానందరెడ్డి, ఎ. సి. సుబ్బారెడ్డి ప్రభృతులు, ఏడెనిమిది వందల కార్యకర్తలు తదితరులు హాజరైనారు. జిల్లా కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ ఆకాం సంజీవరెడ్డి స్వాగతం చెప్పారు.

శ్రీ సత్యనారాయణరాజు తమ ప్రసంగంలో స్వరాజ్యం వచ్చినతరువాత కాంగ్రెసు ప్రభుత్వాలు చేసిన మేలు ఏమిటో వివరిస్తూ, ప్రజలనుండి ఓట్లు సంపాదించాలి. బలవంతంగా ఓట్లు సంపాదించడం మన చేతిగాదు. మనకు కత్తులు కఠారాలు లేవు" అన్నారు.

ఆర్థికమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి మాట్లాడుతూ, శ్రీ నీలం సంజీవరెడ్డి, ఆంధ్రదేశానికి 'సంజీవి' తెచ్చారన్నారు.

శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి 'యువజన కాంగ్రెసువారికి క్రమశిక్షణ నేర్పాలని అందుకు అంగళ్లలో ఒక పాఠశాల నెలకొల్పాలని సూచించారు. "మహాత్ముడు ఏం చెప్పేవారో, అవి ఆచరించేవారు. మనం వారంతివారం కాకపోయినా చెబుతున్నవాటిల్లో ఎకొన్ని అయినా ఆచరణలో పెట్టటానికి ప్రయత్నించాలి, అట్లా ఆచరణలోపెట్టి చూపిస్తేగాని ప్రజలకు మనమీద విశ్వాసం కలగదు" తెగాదాలను గోరంతలు కొండంతలు గాజేస్తి, విభేదాలనే మొక్కకు నీళ్లు పోస్తే, పెద్దవృక్షంగా తయారవుతుందని ఒక దెబ్బతో చెట్టు పడగొట్టగలమని ప్రతిపక్షాలు ఆశించాయి. కాని వారి ఆశలు అడియాసలే అయి, వారికి ఆశాభంగం కలిగింది' అని శ్రీ సుబ్బారెడ్డి అన్నారు.

కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ సంజీవరెడ్డి కాంగ్రెసులో క్రమశిక్షణ తప్పి పడి చేవారు కఠినచర్యకు పాత్రులవుతారని హెచ్చరించారు.

కాంగ్రెసులో అవినీతిపరులున్నారని చెప్పేవారు ధైర్యంగా ముందుకువచ్చి ఋజువుచేయాలి గాని ముసుగులో గుద్దులాట పనికిరాదని స్పష్టంచేశారు.

అల్లూరి, సంజీవరెడ్డి ప్రభృతులకు శ్రీ ఎ. సి. రాజుపాలెంలో విందు చేశారు.

ఇక్కడనుంచి శ్రీయుతులు సంజీవరెడ్డి, బ్రహ్మానందరెడ్డి, అల్లూరి తిరుపతి వెళ్లారు. (స్వ. వి.)

సర్వాంతో స్నేహం; నిప్పులతో చెలగాటం

సిడ్నీ, జూన్ 15: పాములతో ఆడుకోవటం, వాటితో కలసి నృత్యాలు చేయటం, మంటలను మ్రింగటం, నోటినుండి మంటలను రక్కటం, శ్రీమతి కోరెల్ హంటర్ అనే పింఛాళ నుహిళకు ఎంతో ఆనందదాయిక మైనవి.

ప్రస్తుతం సిడ్నీలో విశ్రాంతి తీసుకుంటున్న శ్రీమతి హంటర్ తన చిన్నవాటి అనుభవాలు వివరిస్తూ 'ఆరోజులలో ఆరుమహా విషపర్పాల సహాయంతో నృత్యం అభ్యసించాను. వాసేస్తాలలో అన్నిటికన్నా పెద్దది 18 అడుగుల కొండచిలువ. దానికి కొండజాతి నృత్యాన్ని ప్రదర్శిస్తూ నాప్రక్కన ఉన్న పాములను గాయపరచేదాన్ని. నేనుకూడా ఆసమయాలలో పాములా గోచరింపచేసే దుస్తులను తొడుక్కునేదాన్ని. పాములు చాలా వింతైన ప్రాణులు. వాటి జోలికి పోకుంటే అవి చాలా మంచివి' అని అంది. మంటమ్రింగే విద్య ఆమె టోక్యోలో నేర్చుకుంది. ఆ విద్యను ప్రథమ పర్యాయం అభ్యసించినపుడు కనిబొమ్మలతో సహా జుట్టంతా కాలిపోయింది. ఇప్పుడామే ఆ విద్యలో ప్రవీణురాలు. కొగడాను నోటి వద్ద పెట్టుకొని మంటను నోటిలోకి స్వీకరించటమే కాక మంటలను తన పెదవుల భంగిమ మారుస్తూ ఇచ్చకచ్చిన రీతిన ఆయా కారాలలో (సిగిరెట్టు రింగులవలె) వదలటం ఆమెకు అలవాటు.

21 సంవత్సరాలు వయస్సుగల ఈ మహిళ ప్రస్తుతం 'దివరల్డ్ ఆఫ్ సుజీవాంగ్' అనే చిత్రంలో నటిస్తున్నది.

కేంద్రము, రాష్ట్రాలమధ్య విద్యాశాఖాధికార్ల బదిలీలు

విద్యాప్రణాళిక అమలులో అన్యోన్య సహకారాభివృద్ధిమార్గం: శ్రీ మాలి సూచన

న్యూఢిల్లీ, జూన్ 15: మూడవ ప్రణాళికకాలంలో రు 411 కోట్ల విద్యాప్రణాళిక విజయవంతంగా అమలు జరుగడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలమధ్య అత్యంతసహకారం అవసరం అని కేంద్ర విద్యాశాఖ మంత్రి డా॥ కె. యల్. శ్రీ మాలి నేడిక్కడ విద్యాశాఖ కార్యదర్శులసమావేశంలో చెప్పారు.

విద్యాశాఖ కార్యదర్శుల రెండు రోజుల సమావేశానికి డా॥ శ్రీ మాలి ప్రారంభోత్సవం చేశారు. విద్యాప్రణాళిక ప్రధాన కార్యక్రమాలు, వాటి అమలుకు సంబంధించిన సమస్యలను సమావేశం పరిశీలిస్తున్నది.

శ్రీయుతులు ఖోస్లా, పాటియాల మహారాజు (అఖిల భారత క్రీడామండలి అధ్యక్షుడు), డా॥ డి. యస్. కొఠారి (విశ్వవిద్యాలయ విరాళాల సంఘం అధ్యక్షుడు), రాష్ట్ర విద్యాశాఖల కార్యదర్శులు, డైరెక్టర్లు, కేంద్ర విద్యామంత్రిత్వ శాఖాధికారులు సమావేశానికి హాజరయ్యారు. డా॥ శ్రీమాలి యింకా యిలా చెప్పారు. జాతీయ ఐక్యతా శక్తుల పటిష్ఠం చేయడంలో విద్య దానిపాత్రవహించాలంటే కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలు కలసిమెలిసి పనిచేయాలి. అఖిల భారతీ విద్యాశాఖ పునరుద్ధరణకు వ్యక్తిగతంగా నేను హర్షించేవాడిని. కాని ఈ ప్రతిపాదనకు మీరు సుముఖతను చూపలేదు. గనుక కేంద్ర రాష్ట్రప్రభుత్వాల మధ్య అత్యంత సహకారం నెలకొల్పడానికి మనం యితరమార్గాలు చూడాలి. కేంద్రప్రభుత్వం కేంద్ర విద్యాశాఖను విద్యామంత్రిత్వశాఖ క్రింద కొన్ని ఉద్యోగాలను ఏర్పాటుచేసేందుకు ప్రతిపాదించివుంది. ఇందుకు కొనబడిన అధికారులలో సాధ్యమైనంతవరకు ఎక్కువమందిని రాష్ట్రప్రభుత్వాలనుండి తీసుకొనేందుకు కేంద్రం నిశ్చయించింది.

రాష్ట్రాలకు సహాయంగా విద్యాశాఖాధికారులను పంపేందుకు కూడా కేంద్రం ఇష్టపడుతున్నది. కేంద్ర రాష్ట్రప్రభుత్వాలమధ్య అత్యంత సహకారం నెలకొనేందుకు ఈయిచ్చిపుచ్చుకునే విధానం తోడ్పడుతుంది. ఇలాంటి సహకారం అవసరాన్ని కేంద్ర విద్యాశాఖ కార్యదర్శి శ్రీ పి. యన్. కృపాల్ నొక్కివక్కాణించారు.

పథకంకొరకు రూ. 5 కోట్లు కేటాయించడం జరిగిందని అంతేగాక కేంద్రం నిర్వహించే పథకాల్లో ప్రత్యేక కార్యక్రమాలకొరకు రూ. 2 కోట్లు కేటాయించారని చెప్పారు. కేంద్రం మూడవ వంతు సహాయం చేయడంవల్ల రెండవ పథకాన్ని రాష్ట్రాలు అమలు చేయకలుగుతవని, మొదటి పథకానికి కేటాయించిన రూ. 5 కోట్లు రాష్ట్రాలు పూర్తిగా వినియోగించుకోలేక పోయాయని ఎందువల్లనంటే రాష్ట్రాల సాధన సంపత్తులు దానికి తగినట్లుగా లేవని శ్రీమతి దుర్గాబాయి వివరించారు.

శ్రీ నెహ్రూ లేఖ

ఆడపిల్లల విద్యలో ప్రత్యేక కార్యక్రమాలకొరకు మూడవ ప్రణాళికలో ఎక్కువధనాన్ని కేటాయించడం జరుగుతుందని ప్రధానమంత్రి శ్రీ నెహ్రూ శ్రీమతి దుర్గాబాయికి వ్రాసిన లేఖలో సూచించినట్లు తెలుస్తోంది. ఆడపిల్లల చదువు విషయంలో శ్రీ నెహ్రూ జోక్యాన్ని అభినందిస్తూ శ్రీమతి దుర్గాబాయి వ్రాసిన లేఖకు సమాధానమిస్తూ ప్రణాళికాసంఘంలో ఈ విషయమయి తాము అధిక ప్రాధాన్యాన్ని యిచ్చామని శ్రీ నెహ్రూ తెలియజేశారు.

మూడవ ప్రణాళికలో వివిధ పథకాలకు కేటాయింపులు జరపడంలో ప్రణాళికాసంఘం అత్యంత క్లిష్టమయిన పరిస్థితిని ఎదుర్కొవాల్సి వచ్చిందని, దేశసౌభాగ్యానికి ఉపయోగపడే పథకాలాకవైపున, సాంఘికసంక్షేమ కార్యక్రమాలకు తోడ్పడే పథకాలాకవైపు వున్నాయని శ్రీ నెహ్రూ తమలేఖలో తెలియజేశారు.

కనుక, భౌతికప్రణాళిక, కొన్ని మరతులమేరకు మరొక ప్రణాళిక ఈ రెండూ తయారుచేయడం జరిగిందని, విద్యను భౌతిక ప్రణాళికలో చేర్చామని శ్రీ నెహ్రూ తెలియజేశారు.

ఆడపిల్లల చదువుకు తాము అధిక ప్రాధాన్యాన్ని యిస్తామని, ఈ కార్యక్రమానికి అధికంగా ధనాన్ని కేటాయించడం జరుగుతుందని తాము భావిస్తున్నట్లు శ్రీ నెహ్రూ తమ లేఖలో తెలియబరిచారు.

"స్త్రీ విద్యకు కేటాయింపు పెంచినారాజీనామామానను"

శ్రీమతి దుర్గాబాయ్ దేశముఖ్ ప్రకటన

మద్రాసు, జూన్ 15: ఇప్పుడు సూచించినదానికంటె మరింత ఎక్కువగా స్త్రీ విద్యాభివృద్ధికి తోడ్పడే అవకాశముందని ప్రధానమంత్రి శ్రీ నెహ్రూ ఇచ్చిన హామీ దృష్ట్యా కూడా తమరాజీనామా విషయం పునరాలోచించే అవసరమేమీ లేదని ఇటీవల జాతీయ స్త్రీవిద్యామండలి అధ్యక్షుపదవికి రాజీనామాచేసిన శ్రీమతి దుర్గాబాయి దేశ్‌ముఖ్ నేడు పి. టి. ఐ. విలేఖరితో జరిపిన ఇష్టాగోష్ఠిలో తెలియజేశారు.

మూడవ ప్రణాళికలో ప్రస్తుతం ఆడపిల్లల ప్రత్యేక విద్యా కార్యక్రమాలకు రు 11 కోట్లు కేటాయించారు.

తమ రాజీనామాకు గల ముఖ్యకారణాలను వివరిస్తూ, కేంద్ర సాంఘిక సంక్షేమ సంఘం అధ్యక్షుపదవిని కూడా తామే నిర్వహిస్తున్నందువల్ల ఈ పనికి పూర్తి కాలాన్ని తాము వినియోగించలేక పోతున్నామని శ్రీమతి దుర్గాబాయి తెలియజేశారు. పూర్తికాలాన్ని దీని కొరకు వినియోగించేవారెవరయినా ఈ జాతీయ స్త్రీవిద్యామండలి అధ్యక్షుపదవిని స్వీకరించాలని తాము ఆకాంక్షిస్తున్నట్లు చెప్పారు. తాము చెల్లడించిన కొరిణాలు బలీయమయినవని, ఎక్కువ కేటాయింపు జరిగినప్పటికీ బాధ్యతలు పెరుగుతవి కాబట్టి తమ కోరణాలు సమంజసమేనని శ్రీమతి దుర్గాబాయి తెలియజేశారు.

మనాలి నుంచి శ్రీ నెహ్రూ తమకు వ్రాసిన లేఖను గురించి ప్రస్తావిస్తూ ప్రణాళికా సంఘంలో స్త్రీ విద్యపట్ల తాము ఎక్కువ శ్రద్ధను చూపామని, ఆడపిల్లల చదువు విషయంలో తమకు ఆసక్తి మెండుగా వుందని శ్రీ నెహ్రూ పేర్కొనడం ఎంతో ఆనందదాయకమని శ్రీమతి దుర్గాబాయి హర్షించారు. కొన్ని ఆర్థిక మరతులలో విద్యనుబౌతిక ప్రథాళికలో చేర్చడానికి నిశ్చయింపబడిందని శ్రీ నెహ్రూ తమకు తెలియజేశారని, భౌతిక ప్రణాళికా పద్ధతిమీద విద్యను అమలుపరచాలని తాము శిస్తున్నారని, దీనికి కావలసిన సాధన సంపత్తులు సమకూరగలవనే తాము భావిస్తున్నారని శ్రీ నెహ్రూ తెలియజేశారట్లు శ్రీమతి దుర్గాబాయి వెల్లడించారు.

ఆడపిల్లల ప్రత్యేక విద్యా కార్యక్రమాలను కేంద్రమే అమలు చెయ్యాలని, అంతేకాని వాటిని రాష్ట్రాలకు బదిలీ చేయకూడదని శ్రీమతి దుర్గాబాయి కోరారు. సాధారణ ప్రత్యేక కార్యక్రమాలకు తగిన సంపత్తిని ఏర్పాటు చేసుకోవడం రాష్ట్రాలకు కష్టసాధ్యమని, వీటిని కేంద్రమే నిర్వహించాలని రాష్ట్ర విద్యామంత్రులు కోరారని తెలియజేశారు. ద్వితీయ ప్రణాళికలోని అనుభవరీత్యా, ప్రత్యేక కార్యక్రమాలు రాష్ట్రాలు నిర్వహించదలేవని స్పష్టమయిందని చెప్పారు. రెండవ ప్రణాళికలో రాష్ట్ర రంగంలో స్త్రీ విద్యా

విభిన్న వ్యవస్థలుకల రాజ్యాలతో చైనా సహజీవనం

చౌ ప్రకటన: లావోస్‌లో అంతర్జాతీయ బృందాల తనిఖీకి వ్యతిరేకత

పెకింగ్, జూన్ 15: ఇండొనీసియా అధ్యక్షుడు డాక్టర్ సుకర్నోకు వీడ్కోలు యిచ్చిన సందర్భంలో గత రాత్రి ప్రభుత్వం చేసిన విందులో చైనా ప్రధాని శ్రీ చౌఎన్‌లై మాట్లాడుతూ శాంతియుత సహజీవన సిద్ధాంతాన్ని బలపరిచారు.

ఆగ్నేయ ఆసియాలో శాంతిమండలాన్ని విస్తరింపజేయాలని చెబుతూ వివిధ సాంఘికవ్యవస్థలుకల రాజ్యాలతో శాంతిపూర్వక సహజీవనం నెరపడం తమ అభిమతమని వాక్రుచ్చారు.

అంతర్జాతీయ వివాదాలన్నీ బలప్రయోగంద్వారా కాక, పెదరింపుల ద్వారాకాక శాంతియుత సంప్రతింపుల ద్వారా పరిష్కరించుకోవాలని చైనా. ఇండొనీసియాలు భావిస్తున్నవన్నారు.

చైనా షష్ఠసూత్ర విధానాన్ని యిలా వివరించారు;

(1) జెనీవా మహాసభలో వాగ్దానంచేసిన 14 దేశాలు లావోస్ స్వేచ్ఛాస్వాతంత్ర్యాలను, తటస్థ స్వరూపాన్ని గౌరవించి బలపరచాలి. అంతర్జాతీయ తనిఖీకి లావోస్‌కు ఏదేశమైనా సైన్యాలను పంపడాన్ని చైనా వ్యతిరేకిస్తుంది.

(2) అల్లరియాకు సంపూర్ణ స్వాతంత్ర్యమివ్వాలి.

(3) సమితి ద్వారా అమెరికా కాంగోకు సైన్యాలను పంపడాన్ని చైనా వ్యతిరేకిస్తుంది.

(4) అంగోలా ప్రజోద్యమాన్ని చైనా బలపరుస్తున్నది.

(5) విదేశీ జోక్యాన్ని ఎదిరిస్తున్న క్యూబా ప్రజలను, వారి ఆశయాలను చైనా బలపరుస్తున్నది.

(6) వియత్‌నామ్, కొరియాప్రజలు తమదేశం తిరిగి ఏకఖండం కావాలని సాగిస్తున్న ఉద్యమానికి చైనా చేయూతనిస్తుంది. జర్మనీ విషయంలోనూ పెకింగ్ విధానమింతే.

చైనా కమ్యూనిస్టుపార్టీ అధ్యక్షుడు శ్రీ మావో సెటుంగ్, చైనా అధ్యక్షుడు వియూపావోచి, ప్రధాని చౌఎన్‌లై డాక్టర్ సుకర్నోతో ఆసియాలో సోషలిస్టు రాజ్యకూటం విధానంగురించి చర్చించారు.

ఆంధ్ర ఇంజనీరింగ్ పరీక్షా ఫలితాలు

వాల్తేరు, జూన్ 15: 1961 మార్చి—ఏప్రిల్‌లో జరిగిన ఇంజనీరింగు పరీక్షలలో ఈ క్రింది నెంబర్లుకల విద్యార్థులు నెగ్గినారు:

ఇంజనీరింగ్‌లో మొదటి పరీక్ష

పార్టు 1

మొత్తం పరీక్షలో ఉత్తీర్ణులు :—1 2 3 5 6 10 14 16 20 21 22 24 28 29 30 31 32 36 37 38 44 49 50 51 52 55 56 57 58 60 62 64 65 70 73 75 76 78 82 83 84 85 90 91 92 93 95 98 99 100 02 05 06 07 08 09 13 14 15 17 42 46 53 54 59 63 64 65 66 69 71 79 81 82 87 88 92 96 97 200 05 06 09 11 15 18 19 20 22 24 26 31 32 33 34 35 38 42 43 44 47 48 50 51 52.

మేథమెటిక్స్ I ఉత్తీర్ణులు :—7 8 9 12 13 15 17 18 19 23 25 26 27 34 35 39 42 43 46 47 48 53 63 66 67 68 69 71 74 77 79 81 86 87 89 94 96 103 04 10 11 12 21 35 36 38 40 41 44 45 47 49 52 57 58 60 62 68 70 72 74 75 76 78 84 85 86 89 91 93 94 95 98 99 201 02 03 07 08 21 25 28 30 37 41 55 68 71.

మేథమెటిక్స్ II లో ఉత్తీర్ణులు:—7 8 9 12 13 15 17 18 19 23 25 26 27 34 35 39 43 46 47 48 54 63 66 67 68 69 71 74 77 79 81 86 94 103 04 12 16 40 41 44 47 49 52 58 61 62 68 70 74 76 78 84 85 86 89 91 93 94 95 201 07 12 17 21 25 28 30 41 45 57 63 66 70.

ఫిజిక్సులో ఉత్తీర్ణులు :— 7 8 12 13 15 17 23 25 26 27 34 35 39 40 41 43 46 47 48 54 63 66 67 69 71 74 79 80 86 103 04 11 12 16 122 28 33 35 40 41 44 46 49 52 57 60 62 68 72 74 78 84 85 91 93 94 95 99 201 02 03 04 07 10 12 14 17 21 25 28 30 53 54 55 58.

కెమిస్ట్రీలో ఉత్తీర్ణులు :— 7 8 9 12 15 17 18 19 23 25 26 35 39 40 41 43 46 47 48 53 61 63 66 67 68 69 71 74 77 79 80 81 86 87 89 94 96 103 10 18 22 23 25 29 35 40 44 45 47 49 52 57 60 62 68 72 74 76 78 84 89 91 93 94 95 98 99 201 03 12 14 17 21 25 28 30 41 56 61.

ఎన్జినీయిడ్ మెకానిక్స్ I :—7 8 9 12 13 15 17 18 19 23 25 26 27 34 39 41 42 47 53 63 68 69 71 74 77 79 80 81 86 94 96 103 04 10 11 12 16 18 22 23 37 40 41 44 45 49 52 57 62 68 72 74 75 76 78 83 84 85 86 89 91 93 94 95 98 99 201 02 07 08 10 12 25 28 30 37 41 59 60 61 63 64 71.

సివిల్ ఇంజనీరింగ్ I :— 7 13 17 18 19 23 27 34 35 39 41 43 46 47 48 53 63 66 67 68 77 79 80 81 87 97 103 12 16 40 41 44 47 49 52 57 60 61 62 68 72 74 76 84 85 93 94 95 201 07 12 17 21 25 28 30 41 45 57 63 66 70.

ఫిజిక్సులో ఉత్తీర్ణులు :— 7 8 12 13 15 17 23 25 26 27 34 35 39 40 41 43 46 47 48 54 63 66 67 69 71 74 79 80 86 103 04 11 12 16 122 28 33 35 40 41 44 46 49 52 57 60 62 68 72 74 78 84 85 91 93 94 95 99 201 02 03 04 07 10 12 14 17 21 25 28 30 53 54 55 58.

కెమిస్ట్రీలో ఉత్తీర్ణులు :— 7 8 9 12 15 17 18 19 23 25 26 35 39 40 41 43 46 47 48 53 61 63 66 67 68 69 71 74 77 79 80 81 86 87 89 94 96 103 10 18 22 23 25 29 35 40 44 45 47 49 52 57 60 62 68 72 74 76 78 84 89 91 93 94 95 98 99 201 03 12 14 17 21 25 28 30 41 56 61.

ఎన్జినీయిడ్ మెకానిక్స్ I :—7 8 9 12 13 15 17 18 19 23 25 26 27 34 39 41 42 47 53 63 68 69 71 74 77 79 80 81 86 94 96 103 04 10 11 12 16 18 22 23 37 40 41 44 45 49 52 57 62 68 72 74 75 76 78 83 84 85 86 89 91 93 94 95 98 99 201 02 07 08 10 12 25 28 30 37 41 59 60 61 63 64 71.

సివిల్ ఇంజనీరింగ్ I :— 7 13 17 18 19 23 27 34 35 39 41 43 46 47 48 53 63 66 67 68 77 79 80 81 87 97 103 12 16 40 41 44 47 49 52 57 60 61 62 68 70 74 76 78 84 85 93 94 95 201 03 04 08 13 14 21 25 28 30 45.

మెకానికల్ ఇంజనీరింగ్ I, అండ్ ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్ I :— 7 8 9 13 15 17 18 19 23 25 26 27 34 35 39 41 43 46 48 53 54 63 66 68 69 71 74 77 80 81 86 89 94 96 97 103 04 10 11 12 16 18 19 27 31 33 40 41 44 49 52 60 62 68 72 74 75 76 80 84 85 89 91 94 98 99 201 02 04 07 12 13 14 21 30 41 53.

ప్రాక్టికల్ జామెట్రీ :— 8 9 12 13 15 18 19 23 25 34 35 39 41 46 47 48 53 61 66 67 68 71 74 77 79 81 86 89 94 96 97 103 10 11 12 41 44 49 57 58 61 68 70 72 74 75 76 80 83 84 85 86 91 93 94 95 98 99 201 02 07 08 10 12 14 17 37 45 53.

బిల్డింగ్ డ్రాయింగ్ :— 7 8 15 17 18 19 25 26 27 34 35 40 41 42 43 46 47 48 53 54 61 63 66 67 68 69 71 74 77 80 81 86 87 89 94 96 97 103 10 11 16 30 41 44 48 57 58 72 75 80 85 86 91 93 94 95 99 204 07 12 13 14 21 25 30 37 41 53 62 64 65 71.

మెషిన్ డ్రాయింగ్ :— 7 8 9 12 13 15 17 18 19 23 25 26 27 34 35 39 40 41 42 43 46 47 48 53 54 61 63 66 67 68 69 71 74 77 79 80 81 86 87 89 94 96 97 103 04 10 11 12 16 18 19 27 31 33 40 41 44 49 52 60 62 68 72 74 75 76 80 84 85 89 91 94 98 99 201 02 04 07 12 13 14 21 30 41 53.

ప్రాక్టికల్ జామెట్రీ :— 8 9 12 13 15 18 19 23 25 34 35 39 41 46 47 48 53 61 66 67 68 71 74 77 79 81 86 89 94 96 97 103 10 11 12 41 44 49 57 58 61 68 70 72 74 75 76 80 83 84 85 86 91 93 94 95 98 99 201 02 07 08 10 12 14 17 37 45 53.

బిల్డింగ్ డ్రాయింగ్ :— 7 8 15 17 18 19 25 26 27 34 35 40 41 42 43 46 47 48 53 54 61 63 66 67 68 69 71 74 77 80 81 86



మీదగ్గరలోని సిమెంటు డీలరుతో మీ గృహమును అత్యధిక రమణీయముగా చేయుటకు ఎసిసి వారి తెల్లని సిమెంటు సిల్వికీట్ నుపయోగించండి

మీ గృహమును అత్యధిక రమణీయముగా చేయుటకు:
ఎసిసి వారి తెల్లని సిమెంటు సిల్వికీట్ నుపయోగించండి

మీ గృహమును అత్యధిక రమణీయముగా చేయుటకు, మీ గృహమునకుగాని లేక మీ ఇండ్లను బాగు చేయుటకుగాని సిల్వికీట్ వాడితే అత్యధిక రమణీయత చేకూరును. గృహముల లోపలి భాగమందును వెలుపలి భాగమందును మరియు తోటలయందును సిల్వికీట్ అనేక విధములుగా ఉపయోగింప వచ్చును. సిల్వికీట్ వాడితే "అద్దాలతో" మరియు పలకలు వరచిన నేలలు ఎంతో రమణీయముగా నుండును. ఇంటి వెలుపలి భాగమును ఆకర్షణీయముగా చేయుటకు, మెరయుచున్న జాలీలకు మరియు తోటలలో నుండు అందమైన పెంచిన మొదలగు వాటికి కూడా సిల్వికీట్ శ్రేష్ఠమైనది.

సంప్రదించండి :
ది సిమెంట్ మార్కెటింగ్ కంపెనీ ఆఫ్ ఇండియా లిమిటెడ్
బొంబాయి . మదరాస్ . కలకత్తా . ఢిల్లీ . ఇండోర్ . పాట్నా . కాన్పూర్
సికింద్రాబాద్ . కోయంబత్తూర్ . బెంగుళూర్ . అహమదాబాద్

అందరకు పనికిరాని వాడి బాగా ప్రూఫ్ సిమెంట్ కోటింగైన పేరుగాంచిన స్నో సెమ్ తయారుచేసే మూల పదార్థముగా సిల్వికీట్ విశేషముగా నిండుకొనియున్నది.

ది అసోసియేటెడ్ సిమెంట్ కంపెనీస్ లిమిటెడ్
ది సిమెంట్ మార్కెటింగ్ కంపెనీ ఆఫ్ ఇండియా లిమిటెడ్

సిల్వికీట్

NVT. CIA 1967

కాంగ్రెస్‌లో ఉన్నవారికి వ్యాపార, లాభాపేక్షలు తగవు

శ్రీకాకుళం సభలో సంజీవరెడ్డి హెచ్చరిక: విభేదాలు మరచి పనిచేయాలని హితవు

(స్వకీయ విలేఖరి)

శ్రీకాకుళం, జూన్ 18: కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ నీలం సంజీవరెడ్డి నేడిచ్చట జరిగిన బహిరంగసభలో ప్రసంగిస్తూ స్వల్పమైన అభిప్రాయ భేదాలు వుంటే వానిని విస్మరించుకొని, జాతీయ ప్రణాళికలను అమలుజరుపుతుంటూ కాంగ్రెసుపార్టీని బలపరచుకోవాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఒరిస్సా ఎన్నికలలో కాంగ్రెసుకు లభించిన విజయం ప్రజలలో ఆ పార్టీపట్ల గల భక్తికి నిదర్శనమన్నారు.

ఆరోగ్య మంత్రి శ్రీ పి. వి. జి. రాజు శ్రీకాకుళంజిల్లా కాంగ్రెసు కార్యకర్తల సమావేశంలో ప్రసంగిస్తూ కార్యకర్తలు రాజకీయంగా పుట్టి పలుకుబడిని వ్యాపారాభివృద్ధికి వినియోగించరాదని హెచ్చరించారు. రాజకీయాలు, వ్యాపారం అనేవి వేర్వేరు విభాగాలని, కాంగ్రెసులో ఉండదలచినవారు వ్యాపార లాభాలదృష్టినికలిగి ఉండరాదని గట్టిగా చెప్పారు.

కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ నీలం సంజీవరెడ్డి, మంత్రులు శ్రీయుతులు అల్లూరి, బ్రహ్మానందరెడ్డి, పి. వి. జి. రాజుగార్లతోను, శాసనమండలి ఉపాధ్యక్షుడు శ్రీ జి. ఎస్. రాజుగార్లతో ఇక్కడకు గాక తిరుపతి దేవస్థానం అధ్యక్షులు శ్రీ పి. ఎస్. అప్పారావు, పార్లమెంటు సభ్యుడు శ్రీ బొడ్డేపల్లి రాజగోపాలరావు, జిల్లా పరిషత్తు అధ్యక్షుడు శ్రీ చెండి కూర్మన్న, పురపాలక సంఘం అధ్యక్షుడు శ్రీ పి. ఎస్. నారాయణ, శ్రీయుతులు గన్ని పద్మనాభరావు, పాలవలస పంగంనాయుడు, కూన సత్యనారాయణ (సమితుల అధ్యక్షులు), నాగావళి పంటకాలువ స్వాగతం చెప్పారు. ఊరేగింపుగా మురళీ టాకీస్ వద్దకు తీసుకువెళ్లారు. శ్రీ పి.వి.జి.రాజు అధ్యక్షతన సభ జరిగింది. జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ ఎల్. ఎల్. దాస్ స్వాగతం చెప్పారు. శ్రీ ఎ. నారాయణాచార్యులు పద్యాలు పఠించారు.

అర్థికమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి ప్రసంగిస్తూ తాను ప్రసంగించవలసిన ఏమీ లేదని కాంగ్రెసు అధ్యక్షుని ప్రసంగం చాలని అన్నారు.

పబ్లిక్ వర్క్సు మంత్రి శ్రీ అల్లూరి సత్యనారాయణరాజు శ్రీ సంజీవరెడ్డి 30 ఏళ్ల రాజకీయ జీవితం, ఆయన కాంగ్రెసు తీర్మానం, 1951 నదీజలాల ఒడంబడికను గురించి ఉపన్యసించారు.

కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ సంజీవరెడ్డి ప్రసంగం ప్రారంభించగానే ఢిల్లీ నుంచి టెలిఫోన్ వచ్చినందున ప్రసంగము నిలిపివేశారు. సభను ముగింపు చేశారు.

బ్యారేజ్‌లో మంత్రి శ్రీ సత్యనారాయణరాజు అధ్యక్షతను బహిరంగ సభ జరిగింది. పురపాలక సంఘం అధ్యక్షుడు శ్రీ పి. ఎస్. నారాయణ కాంగ్రెసు అధ్యక్షునికి పౌర సన్మాన పత్రం సమర్పించారు. జిల్లా కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ ఎల్. ఎల్. దాస్ స్వాగతం చెప్పారు.

అర్థికమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి ప్రసంగిస్తూ ప్రజల జీవన ప్రమాణాభివృద్ధికి దేశంలో కాంగ్రెసు ప్రభుత్వాలు అమలు జరుపుతున్న ప్రణాళికలను వివరించారు.

మంత్రి శ్రీ అల్లూరి సత్యనారాయణరాజు కాంగ్రెసు 70 సంవత్సరాల చరిత్రను, ఆయా సమయాలలో జాతీయుల మధ్య సహజంగా ఏర్పడిన విభిన్నాభిప్రాయాలను వివరించారు. ఇందులో ఎందరు వైదొలగినా, ఎందరు చేరినా కాంగ్రెసు మాత్రం జాతీయతకు బలపడుతూ అభివృద్ధి చెందినదన్నారు.

కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ సంజీవరెడ్డి బాబాపు గంటసేపు కాంగ్రెసు అధ్యక్షుడుగా తాను పొందిన అనుభవాలు, అస్సాంలో భాషా వివాదం, జబల్‌పూరి మత కొట్లాటలు వగైరాలను వివరించారు. ఒరిస్సా ఎన్నికలను గురించి ప్రస్తావిస్తూ అక్కడ కాంగ్రెసుకు సమకూరిన బలం దేశంలో దాని పలుకుబడికి నిదర్శనమన్నారు.

రాజకీయవాదుల రైతుసంఘాలు

శ్రీకాకుళం సభలో కేంద్ర మంత్రి శ్రీ దేశముఖ్ విమర్శ

(స్వకీయ విలేఖరి)

శ్రీకాకుళం, జూన్ 14: కేంద్ర వ్యవసాయశాఖలో మంత్రి డాక్టర్ పి. దేశముఖ్ శ్రీకాకుళంజిల్లా యువక రైతులసంఘం ద్వితీయ వార్షికోత్సవానికి గోఖలేహాలులో ప్రారంభోత్సవం చేస్తూ రాజకీయవాదులద్వారా చాలా రైతుసంఘాలు ఏర్పడి నామరూపాలు లేకుండా పోతున్నాయన్నారు. తమది చిన్న సంఘమైనా గ్రామాలలో నియుక్త రైతులను మేల్కొల్పుతూ కొత్త వ్యవసాయపద్ధతులను నేర్పుతూ నిర్మాణాత్మకమైన కృషిని కొనసాగిస్తున్నదన్నారు. తమకు ప్రభుత్వం నుంచి సహాయంలేదని, రైతుసంఘానికి, భారత్ కృషిక్ సమాజ్‌కి విభేదాలు లేవని చెప్పారు.

తమ సమాజం కలకత్తాలో పెద్ద ప్రదర్శనాన్ని ఏర్పాటు చేసిందని, ఈ ఏడాది మద్రాసులో పెద్ద ప్రదర్శనాన్ని ఏర్పాటు చేయదలుస్తున్నదని అంటూ ఆంధ్రులు పెక్కుమంది దీనిలో పాల్గొనవలసినదే అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. రైతుయువకులను అమెరికా, జపాన్, రష్యావంటి దేశాలకు పంపాలని, ఆ దేశాలనుంచికూడా రైతు యువకులను ఆహ్వానించాలని ఆశిస్తున్నామన్నారు. మద్రాసు ప్రదర్శనంలో పాల్గొనడానికి 140 దేశాలకు ఆహ్వానం పంపామని చెబుతూ, ఇలా అంతర్జాతీయ సుహృద్భావాన్ని పెంచదలుస్తున్నామన్నారు. మేలురకం వ్యవసాయపద్ధతులపై చర్చలు జరగాలన్నారు.

హైదరాబాద్, రాజమండ్రి, బెజవాడ, గుంటూరు, నెల్లూరు, మద్రాసు, బెంగుళూరు, అనంతపూరు, కడప, మదనపల్లి పిలుపు మనుసరించి రాక!

మీ జబ్బులకు కవిరాజ్ పండిట్ దుర్గాదత్తశర్మ వైద్య వాచస్పతితో సంప్రదించండి.

1 హైదరాబాదు: 10వ తేదీ (ఉ॥ 10 నుండి 1; సా॥4 నుండి 7) 11 వ తేదీ (ఉ॥ 7–30 నుండి 12–30; సా॥ 4 నుండి 6) తాజ్ మహల్ హోటల్, కింగ్ కోఠీరోడ్, ఫోన్ 5591.

2 రాజమండ్రి: ప్రతినెల 12 (ఉ॥ 11 నుండి సా॥ 3–30 వరకు) శాంతి నివాస్. ఫోన్: 22-A.

3 బెజవాడ: ప్రతినెల 13-వ తేదీ (ఉ॥ 7–30 నుండి మ॥ 2 గం॥లవరకు) బెల్‌కం హోటల్, సుమతి బిల్డింగ్స్, గాంధీనగర్, ఫోన్: 286.

4. గుంటూరు: ప్రతినెల 13 (సా॥ 3 నుండి 6 వరకు) ఉడిపి శ్రీకృష్ణ భవన్, స్టేషన్‌రోడ్డు. ఫోన్: 181.

5 నెల్లూరు: ప్రతి నెల 14-వ తేదీ (ఉ॥ 7–30—12) హోటల్ అజంతా, ట్రంక్ రోడ్. ఫోన్: 100.

6. మద్రాసు: ప్రతినెల 14 వ తేదీ సా॥ 4 నుండి 7) 15 వ తేదీ (ఉ॥ 7–30 నుండి 10) 28 వ తేదీ (సా॥ 4–30నుండి7); 29వ తేదీఉ॥7–30ను॥ 12–30 వరకు. [illegible], ఎడ్వర్డ్ ఎలియట్స్ రోడ్, మైలాపూరు. ఫోన్: 86461

7. బెంగుళూరు: ప్రతినెల 16-వ తేదీ (సా॥ 4—7) 28 తేదీ (ఉ॥ 7–30 12–30) మద్రాసు ఉడ్‌లాండ్స్ హోటల్, నెం. 5 సంపంగిటాంక్ రోడ్. ఫోన్: 2161.

8. అనంతపూరు: ప్రతినెల17వ తేదీ (ఉ॥ 9 నుండి సా॥ 5 వరకు) రాయల్ రిఫ్రెషింగ్ రూమ్సు, భద్రీ బిల్డింగ్సు, బళ్లారి రోడ్.

9 కడప: ప్రతినెల 18-వ తేదీ (ఉ॥ 7–30 నుండి మ॥ 12–30, సా॥ 3 నుండి 5 వరకు) మనీస్ హోటల్, బోర్డింగ్ & లాడ్జింగ్.

10. మదనపల్లి: ప్రతి నెల 19 వ తేదీ(ఉ॥ 7–30 నుండి 12గం॥లవరకు) అశోక హోటల్.

పేలలు తప్పకుండుటకు వీరు విమానంలో వస్తుందురు. క్రింది వ్యాధులకు వీరి విలువైన వైద్యసలహా పొందుటకు పై వేళలను గమనింపుడు. మూలశంఖ, గుండె జబ్బు, మలబద్ధము, అజీర్ణ వ్యాధులు, శ్వేతకుష్ఠు, వరముల బలహీనత, పోదకాలు, భగందరం, ఉబ్బపంమూర్ఛ, అతిమూత్రం, బాతిరోగము, రక్తదోషాలు. మరియు యితర ప్రమాదకరమైన వ్యాధులకన్నింటికి చూడండి.

Navratna Kalpa Pharmacy
Jullundur City, (India)



వీటిని పోగొట్టును

దంతక్షయమును
ఊపిరి దుర్గంధమును
పనుచిగుళ్ల బాధను

ఫోర్‌హాన్స్ టూత్‌పేస్టును వాడి మీ పండ్లు మెరిసే తెల్లగాను, ఆరోగ్యవంతమైన దృఢంగాను వున్నందుకు గర్వించండి.

ఇటీవల జరిగిన పోర్‌హాన్స్ మెరిసే చిరునవ్వు పోటీ కాలంలో, భారతదేశమందలి అన్ని ప్రాంతాలనుంచి పోర్‌హాన్స్ టూత్‌పేస్టు యొక్క అమోఘమైన విలువను మరియు సుగుణములను ప్రశంసించుచున్నట్టి యోగ్యతా విధాయక జాబులు అనేకంగా వచ్చినవి. ఇందులో ఆశ్చర్యమేమీ లేదు ఎందుచేతననగా పోర్‌హాన్స్ ఒక్కటే పనుచిగుళ్ల ఆరోగ్యంకోసం డాక్టర్ పోర్‌హాన్ గారి ప్రత్యేక ఔషధ పదార్థమును గలిగి యున్నటువంటి టూత్‌పేస్టు పోర్‌హాన్స్ టూత్‌పేస్టు మిక్కిలి గుణవంతంగా దంతక్షయమును, ఊపిరి దుర్గంధమును, పనుచిగుళ్ల బాధను అరికట్టును. పోర్‌హాన్స్ టూత్‌పేస్టునువాడి మీ పండ్లు మెరిసే తెల్లగాను ఆరోగ్య వంతమైన దృఢంగాను వున్నందుకు గర్వించండి.



ఫోర్‌హాన్స్ – గంత పైగ్యునిచేత నిర్మించబడిన టూత్‌పేస్టు
GEOFFREY MANNERS & CO. LTD.

TEL. S. 28.

Printed and Published for Nageswara Rao Estates (Private) Ltd., by S. Radha Krishna, at The Andhra Patrika Press, 6 & 7 Thambu Chetty Street, Madras-1. Editor: Sambhu Prasad. Phone: Madras: 2544 & 21747 Hyderabad 5703